RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 287 ఆదివారం 18 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం

- హైదరాబాద్‌లో జరుగుతున్న వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్
- ముఖ్య అతిథిగా సీఎం రేవంత్
- దేశానికి మహిళా శక్తి అంటే ఏమిటో చూపించింది కాంగ్రెస్ పార్టీనే
- భారత మహిళా శక్తి ఏంటో ఇందిరాగాంధీ చూపించారు
- పాఠశాలలు, పిల్లలకు యూనిఫాంలు ఇలా ప్రతీది మహిళల చేత సమర్థవంతంగా నడుస్తోంది




దేశానికి మహిళా శక్తి అంటే ఏంటో చూపించింది కాంగ్రెస్ పార్టీనేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు సంస్థలతో వీహబ్ చేసుకున్న ఎంఓయూలకు సంబంధించిన పత్రాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు అందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మహిళా శక్తిని తక్కువ అంచనా వేయదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత మహిళా శక్తి ఏంటో ఇందిరాగాంధీ చూపించారని, సోనియా గాంధీ సుదీర్ఘంగా పార్టీని నడిపి తన సమర్థతను నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు రాష్ట్రంలో ఎక్కడి వెళ్లాలన్నా, సునాయాసంగా వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వారివల్ల ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందన్నారు. పాఠశాలలు, పిల్లలకు యూనిఫాంలు ఇలా ప్రతీది మహిళల చేత సమర్థవంతంగా నడుస్తోందని వివరించారు. హైటెక్ సిటీ పక్కనే మూడున్నర ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ రాష్ట్రానికి తలమానికంగా మారిందని చెప్పారు. పట్టణ ప్రాంత మహిళలు కూడా సెర్ప్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి - మిగతా 2 లో

## రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు




- పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం
- గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జల వికాసాన్ని ప్రారంభిస్తున్నాం
- ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా

గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జల వికాసాన్ని ప్రారంభిస్తున్నామని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసిలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశామన్నారు. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ అని కేసీఆర్ తెచ్చింది లేదు,ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూసేకరణ చేస్తామని, కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా అవుతాయని అన్నారు. - మిగతా 2 లో

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

- జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్
- ఆపరేషన్ సిందూర్ కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు
- పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరమన్న రాహుల్
- జైశంకర్ వ్యాఖ్యల వీడియోను ప్రస్తావించిన కాంగ్రెస్ నేత
- రాహుల్ ఆరోపణలను ఖండించిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో
- జైశంకర్ అలా అనలేదని, తప్పుగా ఉటంకించారని పీఐబీ స్పష్టీకరణ



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు."మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు. ఈ పోస్టుతో పాటు, జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత - మిగతా 2 లో

## భారత మిస్సైళ్లు మా స్థావరాలను తాకాయి

- నిజం ఒప్పుకున్న పాకిస్థాన్
- భారత బాలిస్టిక్ మిస్సైళ్లు నూర్‌ఖాన్ వాయు స్థావరాన్ని తాకినట్లు ప్రధాని అంగీకారం
- భారత క్షిపణులు, డ్రోన్లు కొన్ని తమ స్థావరాలను తాకాయని పేర్కొన్నారు



2లో

## రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శిస్తున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్




2లో

- 108 దేశాలకు చెందిన సుందరీమణులు రామోజీ ఫిల్మ్‌సిటీలో పర్యటిస్తున్నారు
- 72వ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మిస్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి నిర్వహిస్తున్నాయి

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- కర్నూలులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వెల్లడి
- పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది
- ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్



ఎన్ని కష్టాలున్నా పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పాలన సాగిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రారంభిస్తామని ప్రకటించారు. రైతులను అన్ని విధాలా ఆదుకొని రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు.అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, కార్యాలయాలు, పరిసరాల్లోని దుమ్ము దులపాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యాక్రమంలో భాగంగా కర్నూలులో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. నగరంలోని ధనలక్ష్మీనగర్?లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉద్యానవనం ఆవరణలో ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం సీ-క్యాంపు రైతు బజార్?కు వెళ్లిన చంద్రబాబు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ప్రజావేదిక సభాస్థలిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, డ్రోన్లు, ఇతర పరికరాల స్టాళ్లను పరిశీలించారు.నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ రైతుబజార్లను - మిగతా 2 లో

## టీడీపీ మహానాడు.. మంత్రి నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు?

- చరిత్రలో నిలిచిపోయేలా కడపలో టీడీపీ మహానాడు
- ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహం
- మే 27,28,29 తేదీల్లో మహానాడును నిర్వహించాలన్న సీఎం చంద్రబాబు నాయుడు
- అధికారంలోకి వచ్చాక అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి యువతలో విశేష ఆదరణ




చరిత్రలో నిలిచిపోయేలా కడపలో టీడీపీ మహానాడు నిర్వహించాలని అధిష్ఠానం తీర్మానించింది. సీమలో టీడీపీ మహానాడు నిర్వహించనుండటం ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ఎలక్షన్ కోడ్ కారణంగా మహానాడు నిర్వహించడం సాధ్యం కాలేదు. ఈ ఏడాది మే 27,28,29 తేదీల్లో మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు పోలిట్ బ్యూరో సమావేశంలో చెప్పారు. కాగా.. ఎన్నికలకు ముందు ఏపీలో యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్.. వారి సమస్యల్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చాక అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి - మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం



వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది.అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.

## భారత మిస్సైళ్లు మా స్థావరాలను తాకాయి



భారత్ దాడులను సమర్థంగా నిలువరించామని ఇన్నాళ్ల నుంచి డప్పు కొట్టుకుంటున్న పాకిస్థాన్ మెల్లమెల్లగా నిజాలను అంగీకరిస్తోంది. భారత బాలిస్టిక్ మిస్సైళ్లు నూర్‌ఖాన్ వాయు స్థావరాన్ని తాకినట్లు పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఎట్టకేలకు ఒప్పుకున్నారు. పాకిస్థాన్ మాన్యుమెంట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో షహబాజ్ పాల్గొని ప్రసంగించారు. తనకు పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ రాత్రి రెండున్నర గంటలకు ఫోన్ చేసి నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన క్షిపణి దాడుల గురించి చెప్పారని షెహబాజ్ తెలిపారు. ఆ దాడులను అడ్డుకునేందుకు పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ తమ స్వదేశీ సాంకేతికతతో పాటు ఆధునిక చైనా రక్షణ వ్యవస్థలను వినియోగించినట్లు చెప్పారు. అయినా భారత క్షిపణులు, డ్రోన్లు కొన్ని తమ స్థావరాలను తాకాయని పేర్కొన్నారు.ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మే 7న పాక్‌లోని జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్రస్థావరాలను అత్యంత కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. ఆ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత భారత సైనిక, వాయు స్థావరాలపై ఎదురుదాడి చేసేందుకు పాక్ విఫల యత్నం చేసింది. ఫలితంగా భారత వాయుసేన 11 పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై విరుచుకుపడి విధ్వంసం సృష్టించింది.అంతకుముందు భారత్‌తో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు మరోసారి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. భారత్, పాక్ చర్చలకు కూర్చొని జమ్మూ కశ్మీర్ సహా అన్ని అపరిష్కృత అంశాలను పరిష్కరించుకోవాలని ప్రతిపాదించారు. గతరాత్రి ఇస్లామాబాద్‌లోని యోమ్ ఏ తశక్కుర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇరుదేశాల మధ్య 3 యుద్ధాలు జరిగాయని, వాటివల్ల ఏమి సాధించలేకపోయామని షెహబాజ్ చెప్పారు. ప్రశాంతంగా చర్చలకు కూర్చొని అన్నింటినీ పరిష్కరించుకోవాలని ఆ పాఠం చెబుతోందన్నారు. ముందు శాంతి నెలకొంటే అప్పుడు ఉగ్రవాదాన్ని ఎదుర్కొవడంలో సహకరించుకోవచ్చని తెలిపారు. ఇరుదేశాల మధ్య అపరిష్కృత వివాదాస్పద అంశాలపై సమగ్ర చర్చలు జరుపుతామని పాక్ విదేశాంగ శాఖ ఇశాక్ దార్ కూడా ప్రతిపాదించారు.a

## రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శిస్తున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్




ప్రపంచ సుందరీమణులు రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శిస్తున్నారు. 72వ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మిస్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి నిర్వహిస్తున్నాయి. ఈ పోటీలు మే10వ తేదీన ప్రారంభమవ్వగా మే31 వరకు జరగనున్నాయి. ప్రపంచానికి తెలంగాణ పర్యాటకాన్ని పరిచయం చేయడం కోసం రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన ప్రాంతాలకు సుందరీమణులు వెళ్తున్నారు. దీనికి తెలంగాణ జరూర్? ఆనా ట్యాగ్‌లైన్ పెట్టారు. ఇప్పటికే రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదగిరి గుట్ట, భూదాన్ పోచంపల్లి, పిల్లలమర్రి, ఏఐజీ ఆసుపత్రి వంటి ప్రముఖ ప్రాంతాల్లో వారు పర్యటించారు. ఇవాళ రామోజీ ఫిల్మ్‌సిటీలో అందాల భామలు సందర్శిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. 108 దేశాలకు చెందిన సుందరీమణులు రామోజీ ఫిల్మ్‌సిటీలో పర్యటిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీదారుల పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. భద్రతాసిబ్బంది ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతూ నిఘా ఉంచారు. రామోజీ ఫిల్మ్?సిటీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పోటీదారులకు ఘన స్వాగతం పలికారు.

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సూచించారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఒక యూనిక్? ఐడీ కార్డు ఇస్తామన్నారు. మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడీ కార్డు ఉంటుందని స్పష్టం చేశారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంగా చెప్పారు. రాష్ట్రం 1 ట్రిలియన్? డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే మహిళలు కోటీశ్వరులు కావాలని తెలిపారు.

**ఈనెల 21న ఇందిరా మహిళా స్టాళ్లను సందర్శించనున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు :** ఆడబిడ్డలకు రూ.500లకే సిలిండర్? అందిస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించామని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తామని మాటిచ్చారు. ఈనెల 21న ఇందిరా మహిళా స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారని వెల్లడించారు. సెర్ప్? సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలని, మహిళలకు అండగా నిలబడతా ఆర్థికంగా ఎదగండని సీఎం రేవంత్? హామీ ఇచ్చారు. కార్పొరేట్? కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని దేశం విడిచి పారితున్నారని, మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నామని చెప్పారు. మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా అక్కడ ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించి,




ఆయా ఉత్పత్తుల గురించి విక్రయదారులను అడిగి తెలుసుకున్నారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



మొదటిపేజీ తరువాయి

ఏర్పాటుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులోని రైతుబజార్?ను 6 కోట్లతో రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచం మెచ్చుకునే విధంగా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో చెత్తను సేకరించి ఎరువుగా మార్చే బాధ్యత డ్వాక్రా సంఘాలపై ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలో 75 కేంద్రాలను ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను రీ సైకిల్ చేస్తామన్నారు. పల్లె పుష్కరిణి ద్వారా చెరువులను శుభ్రం చేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు సాయం చేసే మార్గదర్శులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్న చంద్రబాబు పీ-4లో భాగంగా ఆర్థిక చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులతో ఆయన ముచ్చటించారు. మార్గదర్శులను శాలువ కప్పి సన్మానించారు."నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే నగదుకు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. నేనూ రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దాన్ని కూకటివేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలంలోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశవ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది.మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమ లోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

## టీడీపీ మహానాడు.. మంత్రి నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు ?

మొదటిపేజీ తరువాయి

యువతలో విశేష ఆదరణను పొందారు.ఇప్పుడు మహానాడులో నారా లోకేష్‌కు యువతకు సంబంధించిన కీలక బాధ్యతల్ని అప్పగించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. యువతకు ప్రాధాన్యత ఇస్తూ, కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహానాడులోనే మంత్రి లోకేష్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అండగా నిలబడే లోకేష్.. ప్రత్యక్ష




రాజకీయాల్లోకి రాకముందు నుంచే కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తూ.. 2014 ఎన్నికలకు ముందు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యకర్తలెవరైనా సరే.. ప్రమాదంలో మరణించిన వెంటనే ఆర్థిక సహాయం అందేలా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ.. కార్యకర్తల మనిషిగా గుర్తింపు పొందారు లోకేష్. ఈ క్రమంలో ఆయనకు పార్టీ కార్యకలాపాలను చూసుకునే బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ పెరిగింది. మూడు రోజులపాటు జరగనున్న మహానాడులో.. చివరి రోజున లోకేష్‌కు కీలక బాధ్యతలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోందని, గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఈ దేశంలో ఏ రాష్ట్రానికి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లకు, పాల్వంచలో హై లెవెల్ బ్రిడ్జి పనులకి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వారందరికీ అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని డిప్యూటీ సీఎం అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవిని కాపాడుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణా పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురు వంటి పంటలు సాగు చేయిస్తాం అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించ బోతున్నామని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 -24లో రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదు అన్నారు. థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ను వినియోగంలోకి తీసుకురానున్నట్టు తెలిపారు. 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందని తెలిపారు.ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చింది కాంగ్రెస్ ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే, కేసీఆర్ పరిపాలనలో ఆయన తెచ్చింది లేదు ఇచ్చింది లేదు అన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రాజెక్టు కాలువలకు కావలసిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కాలువలు




నిర్మించకపోవడంతో ఉపయోగ ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రం లో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసినా కాళేశ్వరం నుంచి కూడా ఒక ఎకరం సాగునీరు అందలేదన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత అక్రమంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది అన్నారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులను కలుస్తారని వివరించారు. మన రాష్ట్ర ఎంపీలకు కావలసిన పూర్తి సమాచారం అందించాం, వారు చక్కగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోతుంది అన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డుకు ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఫార్మా, అగ్రికల్చర్, హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు.రాష్ట్రంలో గోదావరి నదిపై రవాణాకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయిస్తామని, అవకాశం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ దృష్టి కి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. ముందుగా నావిగేషన్ పై సమగ్ర అధ్యయనం జరిగేలా చూస్తానని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మొదటి దశలోనే 104 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.

## అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్: సీఎం చంద్రబాబు

**స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ తోడ్పడాలన్న సీఎం చంద్రబాబు**

**రాయలసీమలో ఫ్యాక్షనిజానికి ఇకపై తావులేదని వెల్లడి**

**సీమకు పరిశ్రమలు తెచ్చి, ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ**

స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌ను సందర్శించి రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పలు కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రకటించారు.నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని, అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పానని చంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారని, రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్... మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**రాయలసీమలో ఫ్యాక్షన్‌కు తావులేదు, పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట**

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకిలించామని గుర్తుచేసిన చంద్రబాబు, భవిష్యత్తులో కూడా సీమ గడ్డపై ఫ్యాక్షన్ అనే మాటే వినిపించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని హరిత ఇంధన కేంద్రంగా (గ్రీన్ ఎనర్జీ హబ్) తీర్చిదిద్దుతామని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి సీమను కేంద్రంగా మారుస్తామని తెలిపారు.ఓర్వకల్లు, కొప్పర్తిలో రూ.5 వేల కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు కానుందని వెల్లడించారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమకు గేమ్ ఛేంజర్ అవుతుందని, లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తీసుకువస్తామని అన్నారు. సీమలోని నాలుగు జిల్లాల్లో విమానాశ్రయాలు, జాతీయ రహదారుల



అనుసంధానం తమ ప్రభుత్వ చొరవతోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు.

**స్వచ్ఛాంధ్ర - పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తామని, మన ఇల్లు, పరిసరాలతో పాటు పల్లెలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. వ్యర్థాల పునర్వినియోగం (రీసైక్లింగ్) ప్రాముఖ్యతను వివరించారు.చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ఏర్పాటు చేస్తామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా గ్రామాల్లో ప్రజా చైతన్యం తీసుకురావాలని, చెత్త సేకరణ, కంపోస్ట్ తయారీ బాధ్యతలను వారికి అప్పగిస్తామని చెప్పారు.'పల్లె పుష్కరిణి' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులను శుభ్రపరిచి, వాటి చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తామన్నారు. 2026 మార్చి నాటికి రాష్ట్రాన్ని వంద శాతం ఓడీఎఫ్ ప్లస్‌గా మార్చడమే లక్ష్యమన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 18 - 05 - 2025

# కాంగ్రెస్ పార్టీ నాయకుడి చేతివాటం

**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో సీతక్క పేరు తో ఒక ముఠాగా ఏర్పడ ముఖ్యమంత్రి సహాయనిధి పేద గిరిజనుల దగ్గర దోచేసుకుంటున్న కాంగ్రెస్ నాయకుడు పేదల వైద్య ఖర్చుల నిమిత్తం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు గోల్ మాల్ పై కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ సీతక్క సైన్యం పేరుతో తిరుగుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ( చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో సీతక్క సైన్యంగా తిరుగుతున్న నాయకులు కమిషన్ల కోసం కకృతి పడుతున్నారు. పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గతంలో ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం



రిలీఫ్ ఫండ్ చెక్కులపై మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని గొప్పలు చెప్పిన సీతక్క నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5000 ఇచ్చి 40 వేల రూపాయలు నాకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే గిరిజనులతో కలిసి మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.అదే విధంగా నాసిరకం పనులు చేసి బిల్లు దొబ్బుతున్నారని జిల్లా కలెక్టర్ కలిసి నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్. భూపతి తిరుపతి.అజ్మీర రవి నాయక్. సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి.మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న.దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బోరేగాం లో రోడ్డుల పై జన సంచారం నామమాత్రం




**ముధోల్,మే 17 (తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కేసులు నమోదు చేశారు.దీంతో గ్రామంలో ప్రస్తుతం అరెస్టు భయం నెలకొనడంతో కొంతమంది ఇల్లు విడిచి వేరే గ్రామాల్లో బంధువుల ఇంటికి వెళ్తున్నారు.గత ఐదురోజుల క్రితం గ్రామంలో బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఇరు గ్రూపులు రాళ్లదాడికి పాల్పడడంతో ఉద్రిక్తత దారితీసింది.దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే ముధోల్ పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై వేర్వేరు కేసులు నమోదు అయ్యాయి.ఇప్పటికే ఐదుగురు ముఖ్య వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన విషయం తెలిసిందే.ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.సంఘటన జరిగిన రోజు తీసిన వీడియో ఆధారంగా పోలిసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు.సంఘటన జరిగిన రోజు ఎస్పి చాకచక్యంగా వ్యవహరించి భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి గొడవను సద్దుమణిగించారు.ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సంజీవ్ లు ఈ కేసుల పై విచారణ ప్రారంభించారు. ఈ గొడవలకు కారణమైన వారిని,అనుమానితులను అదుపులోకి తీసుకొని వీడియో ఆధారంగా విచారిస్తున్నారు.ప్రమేయం లేని వారిని వదిలి పెడుతున్నారు.ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని వీడియో ఆధారంగా గుర్తించి నిందితులను అరెస్టు చేసి,నోటీసులు జారీ చేస్తున్నారు.దీంతో గ్రామంలో అరెస్ట్ ల భయం నెలకొనడంతో చాలామంది గ్రామం నుండి ఇతర గ్రామాలకు,తమ బంధువుల ఇంట్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గ్రామంలో ఎక్కడ చూసిన పలు ఇండ్లు తాళాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రధాన రోడ్లపై కూడా జనసంచారం శనివారం నామమాత్రంగా కనిపించింది. గొడవల్లో ప్రమేయం ఉన్న వారిని మాత్రమే అరెస్ట్ చేస్తామని పోలీసులు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామంలో మాత్రం కేసుల భయంతో పలువురు ఇండ్లు విడిచిపోతున్నరు.ఈ ఘటన చాలా సున్నితమైనది కావడంతో జిల్లా ఎస్పీ శాంతిభద్రతలను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఇందులో భాగంగా గ్రామంలో గత ఐదు రోజులుగా పోలీస్ పికెటింగ్ లు,ప్రత్యేక బందోబస్తు, పెట్రోలింగ్ సైతం పోలిసులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలను ఉల్లంఘించిన వారు ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించండి

**సమస్యల పరిష్కారం కై కమిషనర్ కు వినతి పత్రం**
**కాంగ్రెస్ పార్టీ ,ఐ ఎన్ టి యు సి నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ ,పడిగెల ప్రదీప్**

**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్ ,మే 17 :** కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షుడు, పడిగెల ప్రదీప్ కుమార్,పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ లు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు.శనివారం కమిషనర్ రామలింగం కు పలు అంశాలను దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఆయన సానుకూలంగా అందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో ప్రధానంగా మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులు, ఎన్ఎంఆర్ లకు ప్రతినెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి అని,పారిశుద్ధ్య వాహనాలకు డ్రైవర్ లు గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ , కామాటి కార్మికుని జీతం ఇవ్వడం సరి అయింది కాదని . డ్రైవర్ వేతనం ఇవ్వాలి అని తెలిపారు.ప్రతి మూడు నెలలకు కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె ,సానిటేషన్ సామాగ్రి, ప్రతి ఆరు నెలలకు దుస్తులను ఇప్పించాలి అని కోరారు.గత



రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు, కొబ్బరినూనె సానిటేషన్ దుస్తువులు వెంటనే ఇప్పించాలి అని చెత్త సేకరణ చేసే ఆటోల సంబంధించి కోల మానం చేసే ప్రక్రియ కార్మికులపై భారం మోపకుండా కోల మానం (కాంట) మున్సిపల్ నుండే చేయించాలి అని విజ్ఞప్తి చేశారు . కార్మికుల అందరికీ గుర్తింపు (ఐడెంటిటీ )కార్డులను జారీ చేయాలి అన్నారు.ఎన్ ఎం ఆర్ పారిశుద్ధ కార్మికులకు సెలవు దినం ప్రకటించాలి అని,కార్మికుల హక్కులను కాలరాస్తే ఉద్యమిస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల బాలరాజ్, దాసరి మధు ,మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉమేష్, సురేష్, రాజేష్ ,నరేందర్ ,శ్రీధర్, శివకుమార్ ,లింగం ,నరసింహ, మల్లికార్జున్ ,సుధాకర్ ,శర్మాజీ, హేమంత్, రేణుక, నిర్మల, బుజ్జి ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# SPR హిల్స్ రహమత్ నగర్ డివిజన్ లో 5 కోట్లతో నిర్మించిన రిజర్వాయర్ ను ప్రారంభించిన రవాణా /బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రహమత్ నగర్, డివిజన్ ప్రజల దాహార్తి ని తీర్చడానికి, SPR హిల్స్ లో 5 కోట్లతో నిర్మించిన రిజర్వాయర్ ను ప్రారంభించి అనంతరం గేట్ వాల్ తిప్పి నీటిని విడుదల చేసారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్, డివిజన్ లలో 18 వేల కుటుంబాలకు అర్ధరాత్రి మూడు రోజులకు ఒకసారి వచ్చే నీటి సమస్యలకు చెక్ పెడుతూ 5.75 కోట్లతో,హైదరాబాద్ అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా తాగు నీటి సమస్య పరిష్కారం చేయడానికి ఈకార్యక్రమానీ చేపడుతున్నాం అని గత 10 సంవత్సరాలుగా కొత్త లైన్ వేయకపోవడంతో హైదరాబాద్ ప్రజలు నీటి కొరత తో ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 7400 కోట్లతో 20 టీఎంసీ ల నీటిని నగరానికి తీసుకొచ్చే టెండర్ల ప్రక్రియ పూర్తయింది.త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయి మూసి క్లీనింగ్



3800 కోట్లతో 39 లు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.ఓల్డ్ సిటీ లో 301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభం చేశాం.రాబోయే కాలంలో నగరం పెరుగుతున్న దృశ్య తాగునీటి సమస్య పరిష్కారం చేయడానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈపార్లమెంట్ సభ్యుడుగా సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున గతంలో రహమత్ నగర్ బోరబండ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్య కి చెక్ పడింది స్థానిక కార్పొరేటర్లు అజారుద్దీన్ కృషితో జరిగింది.P,J,R గారి చిరకాల కల నెరవేరింది. గృహనిర్మాణం,హైదరాబాద్ సమస్యలు అందరం కలిసి పరిష్కారం చేస్తాం.అన్నారు యూసుఫ్ గూడా లో 75 లక్షలతో అండర్ గ్రౌండ్ నాళ ఆధునికీకరణ కు శంకు స్థాపన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్చార్జి అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,సిఎన్ రెడ్డి,బాబా ఫసియుద్దీన్, కంటెస్టెంట్ కార్పొరేటర్ భవాని శంకర్,వాటర్ బోర్డ్ ఎంపీ అశోక్ రెడ్డి సీజీఎం ప్రభు. జనరల్ మేనేజర్. హరి శంకర్. %ౡా=% హిల్స్ సెక్షన్ మేనేజర్ రాజేందర్ గారు.ఇతర ముఖ్య అధికారులుపాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రిని వెంటనే నియమించాలి.**
**జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్.**

**మహబుబాబాద్ బయ్యారం మండలం మే 17 :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి, రాష్ట్ర పస్వార్థక శాఖ మంత్రిని వెంటనే నియమించాలని గొర్రెలు మేకల వేముల దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బయ్యారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరై మాట్లాడారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుండి బసవంతక శాఖ మొత్తం కొంటూ పట్టిపోతుందని శాఖకు సరైన నిధులు లేవని వారు



ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొర్రెలు మేకల కోసం నట్టల మందులు ప్రభుత్వ అన్ని రకాల టీకాలు మందులు అందుబాటులో ఉంచేలా నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ గొర్రెలు మేకల సహకార సంఘాల ఎన్నికలు 10 సంవత్సరాలైనా కూడా జరపడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన ఇబ్బందులే ఈ ప్రభుత్వానికి కూడా వస్తాయని ఆరు ఈ సందర్భంగా హెచ్చరించారు.గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం బయ్యారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య బొల్లం అశోక్ లు ముఖ్య అతిధులుగా హాజరై నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది.మండల అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వల్లాల వెంకన్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల గౌరవ అధ్యక్షులుగా నిమ్మల లింగయ్య., మండల సలహాదారులుగా నద్దునూరు లింగయ్య, ఉపాధ్యక్షులుగా బయ్యా శీను, సహాయ కార్యదర్శిగా బోయిని లింగయ్య, పాల్గొన్నవారు వెంకన్న, శ్రీను, సంతోష్ యాకన్న తదితరులు పాల్గొన్నారు

# గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల అయ్యే విధంగా చొరవ చూపాలి

**తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్‌కి వినతి పత్రం అందించిన ఎల్ హెచ్ పి ఎస్.**

**మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్, మే 17:** రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్ లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదలకు చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడం లేదని, దాని మూలంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను రాష్ట్ర ప్రభుత్వం ఫీజు చెల్లించడం లేదని, మీరే ఆ యొక్క ఫీజులను కట్టాలని విద్యార్థి యొక్క తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నారనీ అన్నారు. రాష్ట్ర



ప్రభుత్వాలు ఈ యొక్క నిధులను విడుదల చేయకపోగా, ప్రతి సంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కూల్ పేరుతో నియామకాలు చేస్తున్నారని, మరి నిధులను విడుదల చేయడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్లు వచ్చే స్కీం లనే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల అభివృద్ధికి దోహదపడే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, తక్షణమే నిధులు విడుదల చేయకపోతే జూన్ నెల మాసం నుండి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ నాయక్, డి ఎస్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్



**మహబూబాబాద్, తెలంగాణ సేన మే 17:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైకార్ చైర్మన్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ని ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్ హెచ్ పి ఎస్ ని జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయిలో నిర్మాణాలు చేసి, లంబాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. జూలై 1వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్తో పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని ఆ యొక్క కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి తరలించాలని సూచించారు.

# అనాథ చిన్నారులతో కలిసి మంత్రి సీతక్క భోజనం



**ములుగు తెలంగాణ సేన :** మంత్రి సీతక్క అనాథ చిన్నారులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. టూరిజం ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమంలో అనాథ పిల్లలతో కలిసి మంత్రి భోజనం చేశారు. వారితో సరదాగా ముచ్చటించారు. అండగా ఉంటానని భరోసానిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా ఆందోళనలు

**దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,మే 17 :** సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఉద్దేశపూర్వకంగా నే అవమాని ంచారని, దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు .శనివారం హైదర్ గూడ ఎన్ ఎస్ ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో, దళిత సంఘాల నాయకులు రాజు వస్తాద్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కు జరిగిన అవమానం పై దళిత సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తూ భగ్గుమన్నాయి.దళితుడు అనే నెపంతో నే పుష్కరాల లో ఆహ్వానించలేదు అని ఆరోపించారు. కార్యక్రమ నిర్వహణ సందర్భంగా ఆహ్వానం లో వంశీకృష్ణ ఫోటో పెట్టకుండా, ప్రోటోకాల్ ను విస్మరించడం దుర్మార్గమైన చర్య అని వివక్షత పూరితంగా నే ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. దేవాదాయశాఖ అధికారులు కావాలనే ఇలా చేశారు అని , ఇది యావత్ దళిత జాతిపై జరిగిన వివక్ష అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు సమయం లో భేషరుత్తు గా గడ్డం వంశీ కృష్ణ కు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ నెల 26 వరకు పుష్కరాల లో ఆయనను ఆహ్వానించి , ప్రోటోకాల్ పాటించాలి అని లేని పక్షలో దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడితో పాటు , రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తాము హెచ్చరించారు.

# చండూరులో ఎవరిది పై చేయి

**చండూరు, తెలంగాణ సేన :** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో అధికార పార్టీ నాయకుల్లో కోల్డ్ వార్ నడుస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే వద్ద ఆ నాయకుడిదే నడుస్తుందని కొందరు లేదు ఈ నాయకునిదే నడుస్తుందని మరికొందరు భావిస్తున్నారు. ఇంతకీ ఎమ్మెల్యే వద్ద ఎవరిది నడుస్తుంది అనేది మాత్రం సర్వత్ర చర్చనీయాం



శంగా మారింది. ప్రధాన నాయకుల్లో సైతం ఇటీవల కాలంలో సఖ్యత లోపించినట్లుగా ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉప ఎన్నిక,,, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో డబ్బులు తీసుకోవడం కావచ్చు, చిత్తశుద్ధితో పనిచేసే విషయంలో కావచ్చు కొందరు నాయకులు డబుల్ గేమ్ ఆడినట్లుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టిలో ఉండడంతో డబల్ గేమ్ ఆడిన నాయకులకు నిద్ర పట్టకుండా చేస్తుంది. డబల్ గేమ్ ఆడిన నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే వద్ద ఎంత రుద్దుకొని తిరిగినా పై మాటకే ఆయన వారిని దగ్గరకు తీస్తున్నారని అంతేగాని వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని.... వీళ్లే వెళ్లి రుద్దుకొని తిరుగుతున్నారనే మాట కూడా పబ్లిక్ లో వినబడుతోంది. ఈ పరిస్థితుల్లో వచ్చే స్థానిక ఎన్నికల్లో ఆయన ఎవరెవరికి అవకాశం ఇస్తారు... డబుల్ గేమ్ ఆడిన నాయకులను పక్కనపెట్టి కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వనున్నారు అనేది కూడా వినపడుతూ ఉండడంతో సర్వత్ర ఆసక్తి నెలకొంది.....మరిన్ని ఆసక్తిక రమైన పొలిటికల్ వార్తలు తెలంగాణ సేన ద్వారా ఇక నుంచి మీ ముందుకు రెగ్యులర్ గా రానున్నాయి.... మీ రాపోలు ప్రభాకర్ సీనియర్ జర్నలిస్ట్.

# కాల్వ సుజాతను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాతను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదగిరి గుట్ట వచ్చిన శ్రీమతి కాల్వ సుజాతను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించడం జరిగిందని ఒక మహిళగా రాజకీయాల్లో రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పదవికి వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగుతూ ఆర్యవైశ్య సమాజానికి అండగా నిలుస్తూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కాల్వ సుజాత వారి కుటుంబం నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా రైతులకు సూచనలు చేయాలి

**కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 17 :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండి, రైతులకు సూచనలు చేయాలని, కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శనివారం వలిగొండ మండలంలోని ప్రొద్దుటూరు, ఏదులగూడెం, సహకార సంఘం , నాతాళ్ల గూడెం ఐకెపి దాన్యం కొనుగోలు



కేంద్రాలను సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణం తరలించాలి అన్నారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాలలో ఉంచ కూడదని వెంటనే తరలించాలని ,కలెక్టర్ అధికారుల ఆదేశించారు.రైతుల ధాన్యం తడిసి పోకుండా ముందస్తుగా టార్పాలిన్ లు ఏర్పాటు చేయాలన్నారు.ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు.రైతు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు వివరాలతో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.ట్రక్ షీట్ కట్ చేయడం ఓ పి ఎం ఎస్ లో నమోదు చేయటం వెంట వెంటనే జరిగి పోవాలని ఏమాత్రం అశ్రద్ధ తగదు అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 18 - 05 - 2025

# సీఎంఆర్ బియ్యం దిగుమతి వేగవంతం చేసి జిల్లా ను అగ్రస్థానంలో నిలబెట్టాలి

గోదాములు సరిపడ రైల్వే వ్యాగన్ ల ను సమకూర్చితే నవంబర్ నాటికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తాం :మిల్లర్ లు

మిల్లర్ లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే తగిన చర్యలు

సిఎంఆర్ బియ్యం, దాన్యం సేకరణ అంశాలపై సమగ్ర సమీక్ష లో

రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 17 :** సీఎంఆర్ బియ్యం డెలివరీ వేగవంతం చేసి ,జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలి అని రైస్ మిల్లర్ లకు జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి ఆదేశించారు. శనివారం ఎఫ్ సి ఐ , పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ ల సమావేశంలో , సిఎంఆర్ రైస్, ధాన్యం సేకరణ వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు . ధాన్యం సేకరణ ముమ్మరంగా జరుగుతున్నందున అదే స్థాయిలో మిల్లర్ లు సీఎంఆర్ అందజేయడంలో తగిన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా జిల్లా మిల్లర్ లు దిగుమతి చేసుకున్న ధాన్యానికి ,బియ్యం రవాణాను వేగవంతం చేయడానికి ఎఫ్.సి.ఐ. అధికారులు తగినన్ని గోదాములు ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ఎఫ్.సి.ఐ గోదాములలో దిగుమతి సమస్య తలెత్తకుండా, సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు. మిల్లర్ లు బియ్యం డెలివరీని వేగవంతం చేసిన , వచ్చే దాన్యానికి తగినంత స్థలం ఏర్పడుతుందని తెలిపారు. మిల్లర్ లు ఎవరైనా ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే తగిన.చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా మిల్లర్ లు మాట్లాడుతూ, తగినన్ని గోదాములు ఏర్పాటు చేసి జిల్లాకు సరిపడు రైల్వే వేగన్ లను ఏర్పాటు చేసినట్లయితే తాము నవంబర్ నెల నాటికి సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని తెలియజేశారు.అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన ఈ సమావేశంలో ఎఫ్ సి ఐ ఏరియా మేనేజర్ సువిస్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ , మిల్లర్ లు కోట మల్లారెడ్డి గౌడశెట్టి అశోక్ ,జంగారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అభిమానం అదుర్స్

30 ఏళ్లుగా టిడిపి సైకిల్ వదలని పులకరం బుచ్చయ్య



**చండూరు, తెలంగాణ సేన :** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ పాఠశాలలో వాచ్ మెన్ గా పనిచేస్తున్న పులకరం బుచ్చయ్య ఎన్టీ రామారావు ఆయన స్థాపించిన టిడిపి పార్టీ మీద ఉన్న అభిమానంతో 30ఏళ్ల క్రితం కొన్న సైకిల్ ను నేటికీ వదలలేదు. అప్పట్లో ఇదే సైకిల్ పైన 30 కిలోమీటర్ల దూరంలోని నల్గొండ వరకు వెళ్లి ఎన్టీ రామారావు బొబ్బిలి పులి, అడవి రాముడు వంటి అనేక సినిమాలు చూశానని తెలిపాడు. సైకిల్ కి చిన్నచిన్న రిపేరు చేస్తూ పచ్చ కలర్ వేస్తూ తనకు ఎన్టీ రామారావు ఆయన స్థాపించిన టిడిపి పార్టీ పైన ఎంత అభిమానం ఉందో చాటి చెప్తూనే ఉన్నాడు. ఇప్పటికి తను ఎక్కడికి వెళ్లాలన్నా ఇదే సైకిల్ పైన వెళ్తాడు. పండగలు పబ్బాలు వస్తే దండలు వేసి మరి దానికి పూజ కూడా చేయిస్తుండడం విశేషం.

# ముస్లిం మైనారిటీ లు గురుకుల ఆశ్రమ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

గోడ పత్రికలను ఆవిష్కరించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,మే 17 :** గత సంవత్సరం పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన, జిల్లాలోని ముస్లిం మైనారిటీ గురుకుల ఆశ్రమ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి తెలిపారు.సందర్భంగా జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాల గోడ పత్రిక ఆవిష్కరించారు.జిల్లా పరిధిలోని మూడు మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల లో ప్రవేశాలకు సంబంధించి గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆలేరు (బాలికలు) భువనగిరి (బాలురు) చౌటుప్పల్ (బాలురు) లో ముస్లిం విద్యార్థులకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు జరుగుతున్నాయి అని మూడు సంస్థల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కాబట్టి ముస్లిం విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఆర్.సి.ఓ గంద్ర శ్రీకాంత్, వివిధ జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి, శ్యాంసుందర్ మరియు మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల యాజమాన్యం కు బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ ధరఖాస్తులు

జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డీకే వసంత కుమారి

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 17 :** పాఠశాలల యాజమాన్యం నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డీకే వసంతకుమారి తెలిపారు. జిల్లాలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతులు నడుపుతున్న, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.యస్.సి. విద్యార్దినీ/విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ క్రింద 2025-26 సంవత్సరమునకు, 1 వ తరగతి (డే స్కాలర్) , 5 వ తరగతి (రెసిడెన్షియల్) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్చుటకు గాను ఆసక్తిగల పాఠశాలల యాజమాన్యం నుంచి దరఖాస్తు తెలుసుకోవాలి అన్నారు. నియమాలకు లోబడి ఉండాలని. పాఠశాల ప్రారంభం నుండి ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలి.గత (5) సంవత్సరముల నుంచి 10 వ తరగతి లో 90 శాతం పైన ఉత్తీర్ణులు సాధించాలి అని, అందులో 50 శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత కలిగి ఉండాలి అని తెలిపారు. పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉండాలి అని, అన్ని మౌళిక సదుపాయాలు సౌకర్యాలు కల్పించడంలో (స్కూల్ ,హాస్టల్ బిల్డింగ్ మ్యాప్, ఫోటోలు జత చేయాలని సూచించారు.పాఠశాలల యాజమాన్యం ఫీజుల వివరముల తో సమర్పించాలి అని. పాఠశాలలో పని చేసే బోధనా బోధనేతర సిబ్బంది నియామకం ,ప్రభుత్వ నియమావళి ప్రకారం ఉండాలి అని వివరించారు.పాఠశాల సొంత భవనము కలిగి ఉండాలి అని. మే 25 లోపు పూర్తి వివరాలను జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని రూమ్ నెంబర్ ఎస్ 17 కలెక్టరేట్ భవన సముదాయము రాయగిరి లో సంప్రదించాలన్నారు.

# అడ్వాన్స్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

సంబంధిత అధికారులతో జూమ్ లో సమీక్ష సమావేశం

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 17 :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు.జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, డిసిపి, భువనగిరి చౌటుప్ప ల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి ,శేఖర్ రెడ్డి వైద్యాధికారి మనోహర్, విద్యాశాఖ అధికారి, ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ పోస్ట్ మాస్టర్ లతో జూమ్ సమావేశంతో సమీక్షా నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ , మే 22 తేదీ నుంచి 29 వరకు జరగనున్న అడ్వాన్స్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు, ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని సూచించారు.పరీక్ష సమయానికి తగువిధంగా బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్స్ ముసి వేయాలని తెలిపారు. విద్యార్థులకు మెడికల్ వసతులు కల్పించాలని, జిల్లా అధికారులకు ఆదేశించారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9.00 ల నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30. వరకు జరుగుతాయని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.

# ప్రతి లబ్ధిదారుడు వృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం

జిల్లాలో 39 వేల దరఖాస్తులు ,జూన్ 2 వ తేదీ నుంచి 9 వరకు

లబ్ధిదారుల కు మంజూరు ధ్రువపత్రాలు

రాజీవ్ యువ వికాస పథకం పై కసరత్తు

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 17 :** నిరుపేద లబ్ధిదారుడు ఆర్థికంగా బరోపేతం, అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయం లో రాజీవ్ యువ వికాసం పథకం ,అమలు తీరు తెన్నుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ,అమలుకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పథకం కింద లబ్ధిదారుల నుంచి 39 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.జూన్ 2 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు మంజూరు ధ్రువ పత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నందున, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టేందుకు సంబంధిత యూనిట్ల పై అవగాహన పొందాలన్నారు.ఆయా ప్రాంతంలో యూనిట్ నెలకొల్పడం లో మార్కెటింగ్ ఆవశ్యకత ను గుర్తించాలన్నారు.యూనిట్ స్థాపనలో సామాగ్రికి, ఏర్పాటుకు అయ్యే ఖర్చులను అంచనా వేయాలన్నారు.నెలకొల్పే ప్రతి యూనిట్ ఆయా ప్రాంతంలో డిమాండ్ కలిగి ఉండటంతో పాటు, లబ్ధిదారు ని జీవన ప్రగతి పెంచే విధంగా ఉండాలన్నారు .ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, బీసీ వెల్ఫేర్ యాదయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు ఉద్యాన శాఖ అధికారి సుభాషిని ఫిషరీస్ ఏడి రాజారాం వ్యవసాయ శాఖ ఏడి నీలిమ, లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ ఇండస్ట్రీస్ ఏడి విజయ్ కుమార్ రెడ్డి డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ కళాశాల విద్యకు ఆహ్వానం

పది లో 4 వందల మార్కులకు పైబడిన

ఎస్సీ, ఎస్టీ ,బీసీ , ఈ బిసి మైనారిటీలకు దరఖాస్తూ తేదీ మే 17 నుంచి 31 వరకు

**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, మే 17 :** నిరుపేద విద్యార్థులు కార్పొరేట్ కళాశాల విద్య కు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డీకే వసంత్ కుమార్ తెలిపారు. 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందు కు ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,ఈ బీసీ, మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎస్ సి లో 400 కు పైగా మార్కులు, జిపిఏ 7 గ్రేడ్ పైబడిన, సమానంగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, దరఖాస్తు మే 17 నుంచి 31 వరకు చేసుకొనే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆన్ లైన్ https://telanganaepass.cgg.gov.in అను వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రములు తప్పని సరిగా కలిగి ఉండవలెనని ధ్రువీకరణ పత్రము లేకుండా అడ్మిషన్ ఇవ్వబడదు అన్నారు.వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్ రూమ్ నెంబర్ 17 లో సంప్రదించాలి అని తెలిపారు.ద

# శివాలయానికి వెళ్లే దారికి 65లక్షల సీసీ రోడ్డు ప్రొసీడింగ్ కాపీ ని అందించిన -మాజి ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్



**భైంసా మే 17 (తెలంగాణ సేన న్యూస్) :** భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వరయం లో భైంసా టౌన్ లోని శుద్ధ వాగు ఆర్ అండ్ బి రోడ్డు నుండి శివాలయం వరకు 65 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది ఈ 65 లక్షల సిసి రోడ్డు ప్రోసిడింగ్ లెటర్ని శివాలయ కమిటీ సభ్యులకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క,ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లె నారాయణరావు పటేల్ కు శివాలయం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చెంద్రే,ముత్యం రెడ్డి,ఎల్ మాజీ ఎంపీపీ భోజరాం పటేల్,విట్టల్ సాయినాథ్,నాగేష్ గోపి, అట్టల్ దేవి దాస్,శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన జిల్లా విద్యాధికారి- పి. రామారావు



**నిర్మల్ /మే 17/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ పట్టణంలోని పుస్తకాల గోడౌన్ ను సందర్శించిన జిల్లా విద్యాధికారి పి రామారావు అనంతరం ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.శనివారం రోజు జిల్లా లోని నిర్మల్ అర్బన్, నిర్మల్ రూరల్, సోన్, కుబీర్ మండలాలలోని కే జీ బీ వి లకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఆదివారం ,సోమవారం మిగతా కే జీ బీ వి లకు పంపిణీ చేస్తామన్నారు. అలాగే షెడ్యూల్ ఇచ్చి, అన్ని మండలాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పుస్తక గోడౌన్ మేనేజర్ భానుమూర్తి, ఉపాధ్యాయులు, కే జీ బీ వి ల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అటవీ సాగు భూముల నుండి గెంటి వేయడం ఆపాలి

కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**నిర్మల్ /మే 17/తెలంగాణ సేన న్యూస్ :** తరతరాలుగా అటవీ భూములను సాగు చేసుకుంటూ బ్రతుకుతున్న పేదలను ఆ భూముల నుంచి వెళ్ళగొట్టే ఫారెస్ట్ అధికారుల చర్యలు ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు డిమాండ్ చేశారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి, ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసులు, గిరిజనులు, ఇతర పేదలు అడవుల్లో జీవిస్తూ అడవి భూముల మీద ఆధారపడి జీవిస్తున్నారు. 2006 అటవీ హక్కుల చట్టం వచ్చి, భూములు సర్వే జరిగిన, ఇప్పటికీ సాగు చేసుకుంటున్న పేదలకు హక్కు పత్రాలు అందలేదు. వారికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు. రుణాలు, రుణమాఫీలు, బ్యాంకు లోన్లు, లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంలో ఫారెస్ట్ అధికారులు భూముల నుంచి వెళ్లగొడతామని ఖానాపూర్, కడెం మండలాల పరిధిలోని పేదలను బెదిరిస్తున్నారు. ఇది తగదు. అని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇస్తామని చెప్పేసి చెబుతుంటే అధికారులు దానికి విరుద్ధంగా భూముల నుంచి వెళ్ళగొట్టే పనిచేయడం దారుణమని, భూములను నిలుపుకునే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కే.సర్దార్, ఎం హరిత, అల్లంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రైమాత్ నగర్ డివిజన్ సర్జరీ తర్వాత హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన %చీూఖ×% రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి గారిని ఈరోజు వారి నివాసంలో రాష్ట్ర రవాణా శాఖ %ద% బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ గారు, జూబ్లీహిల్స్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్ గారు,కిరణ్ యాదవ్ గారు, నవీన్ యాదవ్ గారు, మనోజ్ యాదవ్ గారు, కార్పొరేటర్ సిఎన్ రెడ్డి గారు,కంటెస్టెంట్ కార్పొరేటర్ భవాని శంకర్ గారు.మరియు బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ గారు.ఎన్.ఎస్.యు.ఐ. అక్బర్ గారు మిగతా నాయకులు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినీ తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# శిశుమందిర్ లో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు ఉత్సవాలు



**తెలంగాణ సేన న్యూస్ :** సంస్కృతి సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవం శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపులో కోలాటం కరాటే కర్ర సాము ,యోగ క్లాసికల్ డాన్స్ అక్షరాలతో డ్రాయింగ్ నీతి పద్యాలు నీతి కథలు సామాజిక విషయాల పట్ల అవగాహన అనేటువంటి కార్యక్రమాల మీద జరిగినటువంటి తరగతుల నిర్వహణ విద్యార్థులకు ప్రతి అంశాన్ని పూర్తిగా నేర్ప లేకపోయినా వాటిలో ఆసక్తిని రేకెత్తించే విధంగా ఈ సమ్మర్ క్యాంపు నిర్వహిం చినట్టుగా నిర్వాహకురాలు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హరిణా పవన్ వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులైన టువంటి డాక్టర్ ఆకుల నరేష్ బాబు,డా.సాయినాథ్ రెడ్డి, డా.మీల శ్రీధర్,మీల చంద్రశేఖర్ యూఎస్ఏ వాస్తవ్యులు మరియు డాక్టర్ పద్మజ్యోతి,డాక్టర్ శివకుమార్,డాక్టర్ సురేష్,ఏఈ మారుతి,డాక్టర్ రవి, మధుసూదన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి సరస్వతి శిశు మందిరాలు సమ్మర్ క్యాంపులు కూడా నిర్వహించడం శుభదాయకమని వచ్చినటువంటి వక్తులు వారి మాటల్లో ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థుల ప్రతిభను కనబరిచినటువంటి విద్యార్థులకి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది అలాగే ఇక్కడ శిక్షకుల ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందానికి కూడా సన్మానాలు చేయడం ఆనందదాయకమని అందరూ అభినందనలు తెలిపారు.



# టిజి వెంకటేష్ ను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశ్రమ నిర్వాహకులు,వాసవి ఉపాసకులు, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి టీజీ వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి యాదాద్రి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు టీజీ వెంకటేష్ వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న టీజీ వెంకటేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ముక్కోటి దేవతలను వేడుకోవడం జరిగిందని అన్నారు.

# ములుగు ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనికి చేసిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు



**ములుగు తెలంగాణ సేన :** తేదీ:17-05-2025 నాడు ములుగు జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఆకస్మిక తనికి చేశారు.రోగులకు మరియు వారితో పాటు వచ్చిన కుటుంబ సభ్యులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు రోగులకు పెడుతున్న భోజనంలో నాణ్యత తప్పకుండా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటిగా ఉంటే ఎలాంటి రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చని చెప్పారు. వైద్యులతో మాట్లాడి సమయపాలన తప్పక పాటించాలని వైద్యులు ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండాలని ,రోగులను సొంత మనుషులుగా చూసుకోవాలని వారికి వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆసుపత్రి సిబ్బంది గానీ వైద్యులు గానీ పొరపాట్లు చేసి ప్రభుత్వానికి,మంత్రి సీతక్క కి చెడ్డపేరు తీసుకురావద్దని వారు చేసే పొరపాటు వల్ల రోగుల ప్రాణాలకే ప్రమాదం తీసుకురావద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ గారు,%ూాజూ% ఇంచర్ల చైర్మన్ చిక్కుల రాములు గారు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాట్టేవాడ తిరుపతి గారు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 18 - 05 - 2025

# శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

**విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.**

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్దంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్జ్‌ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

**30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?**

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

# పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. పస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

**పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్**

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

**ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే**

**దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే**

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

**పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు**

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

**రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే**

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత











ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లి, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

# ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు



ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# మేలు మరిచి విషం చిమ్మింది భారతీయుల దెబ్బకు టర్కీ, అజర్‌బైజాన్ విలవిల




చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి. ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హోమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

# ఒక్కసారి చెల్లిస్తే చాలు జీవితాంతం
## లక్ష రూపాయల పెన్షన్




ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను.. ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేసి అలాంటి ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. డబ్బు సురక్షితంగా ఉండే చోట, తన పెట్టుబడిపై గొప్ప రాబడిని పొందే చోట పెట్టుబడికి ప్లాన్ చేసుకుంటారు. నేటి కాలంలో అనేక పెట్టుబడి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఈ రోజు మనం దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ పథకం గురించి తెలుసుకుందాం. ఇది మీ వృద్ధాప్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎల్ఐసీ పదవీ విరమణ పథకం బాగా ప్రాచుర్యం పొందింది. ఇది పదవీ విరమణ తర్వాత మీకు ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఈ పథకం పేరు %వా×జ% న్యూ జీవన్ శాంతి ప్లాన్.

**ఈ ప్లాన్‌లో మీకు రెండు ఆప్షన్లు లభిస్తాయి:**

ఎల్ఐసీ న్యూ జీవన్ శాంతి ప్లాన్ పెట్టుబడి ద్వారా పదవీ విరమణ తర్వాత మీకు క్రమం తప్పకుండా పెన్షన్ హామీ ఇస్తుంది. అంటే అందులో ఒక్కసారి పెట్టుబడి పెట్టిన తర్వాత పదవీ విరమణ తర్వాత కూడా మీకు జీవితాంతం పెన్షన్ అందుతూనే ఉంటుంది. ఈ పాలసీ తీసుకోవడానికి వయోపరిమితి 34 నుండి 79 సంవత్సరాలు. ఈ పథకంలో రిస్క్ కవర్ లేదు. కానీ ఇది అందించే ప్రయోజనాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ ప్లాన్‌లో మీకు కంపెనీ నుండి రెండు ఎంపికలు లభిస్తాయి. వీటిలో మొదటిది సింగిల్ లైఫ్ కోసం డిఫర్డ్ యాన్యుటీ, రెండవది జాయింట్ లైఫ్ కోసం హెప్టీ యాన్యుటీ. మీరు కోరుకుంటే మీరు రెండింటిలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు.

**న్యూ జీవన్ శాంతి ప్లాన్:**

ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి ప్లాన్ అనేది ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను కొనుగోలు చేస్తే ఆ సమయంలో మీరు రూ. 11 లక్షలు డిపాజిట్ చేసి ఐదేళ్లపాటు డిఫర్డ్ పీరియడ్ ఎంచుకోవాలి. ఆ తర్వాత మీరు మీ ఏకమొత్తంపై సంవత్సరానికి రూ.1,01,880 కంటే ఎక్కువ పెన్షన్ పొందవచ్చు. ఆరు నెలల ప్రాతిపదికన పొందే పెన్షన్ మొత్తం రూ. 49,911, నెలవారీ ప్రాతిపదికన పెన్షన్ రూ.8,149 అవుతుంది.

**కనీస పెట్టుబడి రూ. 1.5 లక్షల వరకు..**

ఇటీవలి కాలంలో న్యూ జీవన్ శాంతి ప్లాన్ కోసం యాన్యుటీ రేట్లు కూడా పెంచారు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. దీనిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఈ పథకాన్ని ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. అలాగే దీనిలో కనీసం రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. దీనికి గరిష్ట పరిమితి లేదు. ఈ కాలంలో పాలసీదారుడు మరణిస్తే, అతని ఖాతాలో జమ చేసిన మొత్తం మొత్తం నామినీకి అందిస్తారు.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధర, స్థిరంగా కొనసాగుతున్న వెండి ఈ రోజు ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయంటే

గత కొన్ని రోజుల క్రితం ఆల్ టైం హైకి చేరుకున్న పసిడి ధర క్రమంగా దిగివస్తుంది. రెండు రోజులుగా తగ్గుదల చూసిన పసిడి ధరతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది అని భావిస్తున్న నేపథ్యంలో నేడు స్వల్పంగా పెరిగింది. అయితే బంగారంతో పాటు వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కానీ గత కొన్ని నెలలుగా కిలో వెండి లక్ష రూపాయలు మార్క్ ని దిగడం లేదు. ఈ నేపథ్యంలో మే 14 వ తేదీన పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గత రెండు రోజులుగా దిగి వచ్చిన పసిడి ధర ఈ రోజు కొంత మేర పెరిగింది. అయితే ఇప్పుడిప్పుడే యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్న పసిడి ప్రియులకు షాక్ ఇచ్చి స్వల్పంగా పెరుగుదలను నమోదు చేసింది. అయితే బంగారం బాటలో పయనిస్తున్న వెండి ధరలు ఈ రోజు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. నేపథ్యంలో మే 14 తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు**

ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం.. హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్‌అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.



**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు**

ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ముంబైలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 లు ఉండగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96,610 లుగా కొనసాగుతోంది కోల్‌కతాలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది. బెంగళూరులో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610గా కొనసాగుతోంది కేరళలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.

**వెండి ధర ఎలా ఉన్నందంటే..**

బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. పండగలు, శుభకార్యాలు ఎ సందర్భంలోనైనా సరే వెండి వస్తువుల కొనుగోలుకు ఆసక్తిని ఎక్కువ చూపిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వెండిపై పెట్టుబడులు పెట్టడం లాభసాటిగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వెండి ధరలు గత కొన్ని రోజులుగా కిలో లక్షకు పైగా ఉంటుంది. అయితే ఈ రోజు వెండి ధరలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. స్థిరంగా కొనగాతోంది. దీంతో ఈ రోజు కిలోవెండి రూ. 1,08,900లుగా కొనసాగుతోంది.

# ఈ చిట్కాలు పాటిస్తే మీరు ధనవంతులే..
## మీ ఆదాయం పదింతలు



జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ అనేక విధాలుగా కష్టబడతారు. ఉద్యోగం, వ్యాపారం, పెట్టుబడులు తదితర వాటి ద్వారా డబ్బులు సంపాదించడానికి ప్రయత్నిస్తారు. వచ్చిన ఆదాయాన్ని పొదుపుగా ఖర్చుచేసి, మిగిలిన దాన్ని దాచుకుంటారు. సాధారణంగా ఎక్కువ గంటలు పనిచేసి, ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉంటారు. కానీ ఈ విధానం నేటి కాలానికి సరిపోదు. ఎక్కువ గంటలు కాదు, ఎక్కువ నైపుణ్యంతో అధిక ఆదాయం సంపాదించాలని నిపుణులు చెబుతున్నారు. ఆదాయాన్ని పది రెట్లు పెంచుకోవడానికి వారు చెప్పిన చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**నైపుణ్యం**

అధిక డిమాండ్ ఉన్న పనులకు సంబంధించిన నైపుణ్యాన్నిపెంచుకోవాలి. కాపీ రైటింగ్, కోడింగ్, యూఐయూఎక్స్ డిజైన్, విక్రయాలు, చెల్లింపుల ప్రకటనలను నేర్చుకోవాలి. వీటి ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు.

**డిజిటల్ ఉత్పత్తులు**

డిజిటల్ ఉత్పత్తులను రూపొందించించి, విక్రయించడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చు. ఆన్ లైన్ కోర్సులు, ఈ-బుక్ లు, టెంప్లేట్లు, టూల్ కిట్లు తదితర ఆన్ లైన్ ఉత్పత్తులను రూపొందించండి. వీటిని ఒక్కసారి తయారు చేస్తే కనీస నిర్వహణతో ఏళ్ల తరబడి ఆదాయం పొందవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

**ఏఐ సాధనాలు**

ఆర్టిఫీషియల్ ఇంటిలిటజెన్స్ (ఏఐ)తో అనేక పనులను చాలా సులువుగా చేయవచ్చు. ఇ-మెయిల్స్ పంపడం, పోస్టులను షెడ్యూల్ చేయడం, విజువల్స్ డిజైన్ .. ఇలా వివిధ పనులు చేసుకోవచ్చు. వీటి ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుంది. చాట్ జీపీటీ, జేపియర్, నోషన్ ఏఐ, కన్వెర్ట్ కిట్ తదితర ఏఐ సాధనాలపై అవగాహన పెంచుకోవాలి.

**ఆదాయ మార్గాలు**

ఆదాయం సంపాదించడానికి వివిధ మార్గాలను అన్వేషించాలి. మార్కెటింగ్, స్టాక్ ఫొటో గ్రఫీ, కంటెంట్ మానిటైజ్ (యూట్యూబ్, మీడియా) తదితర అనేక మార్గాలు ఉంటాయి.

**వ్యక్తిగత ఆదాయం**

వివిధ అంశాలపై మీకున్న అవగాహనను ఇతరులకు తెలియజేస్తూ కూడా ఆదాయం సంపాదించవచ్చు. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడు తన ఇన్ స్టాగ్రామ్ లో పాఠాలను చెప్పవచ్చు. పరీక్షలకు సంబంధించిన చిట్కాలు తెలపవచ్చు. రోజు పాఠాలనూ బోధించవచ్చు. వీటి ద్వారా ప్రతినెలా కొంత అదనపు ఆదాయం అందుతుంది.

**పెట్టుబడులుజి**

మీరు సంపాదించిన డబ్బులు వివిధ మార్గాల్లో పెట్టుబడి పెట్టడం చాలా అవసరం. స్టాక్ లు, ఇండెక్స్ ఫండ్స్, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులు పెడుతూ ఉండాయి. వీటి నుంచి దీర్ఘకాలంలో అధిక సంపద పొందవచ్చు.

**సహకారం**

ఇతరులకు సహకారం అందించడం ద్వారా పెట్టుబడి పెట్టకుండా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఇ-బుక్ కు సహ రచయితగా ఉండడం, పాడ్ కాస్ట్ లో బాధ్యతలను నిర్వహించడం వంటివి చేయవచ్చు. తర్వాత ఇతరులకు పనిభారం తగ్గడంతో పాటు మీకు ఆదాయం వస్తుంది.

**విశ్రాంతి**

అధికంగా పనిచేయడం వల్ల శరీరం అలసటకు గురవుతుంది. దానికి తగినంత విశ్రాంతి అవసరం. నిద్రాహారాలు మాని పనిచేస్తే రోగాల బారిన పడతారు. కాబట్టి ఎక్కువ పనిగంటలకు బదులుగా తెలివిగా డబ్బులను సంపాదించాలి.

# రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెడుతున్నారా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇక అంతే



భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హోలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రాథమిక అంశాలు**

రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు.

**పన్ను ప్రయోజనాలు**

రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడ్డాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

**జీతాల పెరుగుదల**

వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది. మీకు ఇష్టమైన పండగ రోజు ఈ నిర్ణయం తీసుకుంటే.. మీకు దీర్ఘకాలంలో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ ఆర్థిక క్రమశిక్షణతో మీరు కొంత కాలానికి సొంతింటి వారవుతారు.

**అవగాహన**

రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు, ఇళ్ల కొనుగోలు తదితర విషయాలపై వెంటనే నిర్ణయం తీసుకోకూడదు. ముందుగా మార్కెట్ పరిస్థితులు, భూమి విలువ తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలి. చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ కస్టమర్లకు బంగారు నాణేలు తదితర వివిధ బహుమతులు అందిస్తాయి. అయితే భూమి విలువ, అనుకూలమైన ఫైనాన్సింగ్ నిబంధనలు, పారదర్శక లావాదేవీలు తదితర వాటిని కొనుగోలుదారులు ఆలోచించాలి. తాము పెట్టిన పెట్టుబడికి దీర్ఘకాలంలో మంచి రాబడి వచ్చేలా ఉండాలి. కాబట్టి భూమి విలువ, మార్కెట్ పరిస్థితులపై అవగాహన పెంచుకుని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెట్టాలి.

# డాక్యుమెంట్లు దాచుకోవడానికీ ఓ లాకర్..ఆశ్చర్యకర ఉపయోగాలివే

ఆస్తికి సంబంధించిన లావాదేవీల కోసం మాధవరావు తమ సొంత గ్రామానికి బయలుదేరాడు. తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలను తీసుకువెళ్లాడు. బస్సు ఎక్కి, దిగే తొందరలో వాటిని ఎక్కడో మర్చిపోయాడు. దీంతో వెళ్లిన పని పూర్తి కాలేదు సరికాదా, పోయిన పత్రాల కోసం ఆందోళన మొదలైంది. మాధవరావు మాత్రమే కాదు నేటి కాలంలో చాలామంది ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లాకర్ సర్వీస్ (డిజిలాకర్)ను ప్రవేశపెట్టింది. దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. నేటి కాలంలో ప్రతి పనికీ ఆధార్, పాన్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఇతర పత్రాలు అవసరమవుతూ ఉంటాయి. ఇవి లేకపోతే పనులు ముందుకు జరగవు. అలాగని వీటిని ఎప్పుడూ మనతో ఉంచుకోలేం. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం డిజిలాకర్ వచ్చింది. డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా దీన్ని తీసుకువచ్చారు. మన విలువైన పత్రాలను దీనిలో దాచుకోవచ్చు. అవసరమైనప్పుడు చక్కగా వినియోగించుకోవచ్చు. డాక్యుమెంట్లను భౌతికంగా మనతో ఉంచుకోవాల్సిన అవసరం ఉండదు. డిజిలాకర్ ను ఒక రకంగా డిజిటల్ డాక్యుమెంట్ వాలెట్ అని చెప్పవచ్చు. ప్రభుత్వం, ఇతర సంస్థలు జారీ చేసిన అన్ని రకాల పత్రాలను డిజిటల్ రూపంలో దీనిలో నిల్వ చేసుకోవచ్చు. వినియోగదారులు తమ ఆధార్ నంబర్ తో దీనిలోకి లాగిన్ అవ్వాలి. అప్పుడు వారికి ప్రత్యేక క్లౌడ్ నిల్వ స్థలం లభిస్తుంది. దీనిలో నిల్వ చేసిన పత్రాలను అసలు భౌతిక పత్రాలతో సమానంగా పరిగణిస్తారు. డిజిలాకర్ లో భాగంగా ప్రతి పౌరుడు ఒక జీబీ వరకూ స్టోరేజీని పొందుతాడు. ప్రభుత్వ విభాగాలు డిజిటల్ గా జారీ చేసే పత్రాలను దీనిలో దాచుకోవచ్చు. లేకపోతే పత్రాలను స్కానింగ్ చేసి, లేదా పీడీఎఫ్ విధానంలో నిల్వ చేసుకోవచ్చు. వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా డిజిలాకర్ ను వినియోగించుకునే అవకాశం ఉంది. ఎక్కడైనా పత్రాలను సమర్పించాల్సి వచ్చినప్పుడు వాటికి సంబంధించిన యూఆర్ఎల్ లింక్ ను అందజేయవచ్చు. ఆధార్ కార్డు ఉన్నవారితో పాటు




లేనివారు కూడా ఈ సేవలను వినియోగించుకునే అవకాశం ఉంది. డిజిలాకర్ లో మనకు వచ్చిన స్టోరేజీలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మార్కుల జాబితాలు, ఆదాయ, కుల సర్టిఫికెట్లు, బీమా పాలసీలు, ఓటరు ఐడీ, పాస్ పోర్టు, యుటిలిటీ బిల్లులను దాచుకోవచ్చు. వీటిలో కొన్ని డిజిటల్ రూపంలో జారీ చేస్తారు. అలా జారీ చేయని వాటిని స్కాన్ చేసి, లేదా పీడీఎఫ్ రూపంలో దాచుకోవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

ఈ సేవను పొందాలనుకునేవారు ముందుగా డిజిలాకర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. లేదా ప్రభుత్వ అధికారిక డిజిలాకర్ లింక్ అయిన డిజిలాకర్.జీవోవీ.ఇన్ ను సందర్శించాలి. అనంతరం కుడివైపు ఎగువన ఉన్న సైన్ అప్ బటన్ ను క్లిక్ చేయాలి. మీ మొబైల్ నంబర్ ను ఎంటర్ చేసి, కొనసాగించు అనే ఆప్షన్ ను క్లిక్ చేయాలి. మీ ఫోన్ కు వచ్చిన ఓటీపీని దానిలో నమోదు చేసి, కొనసాగించాలి. తర్వాత తదుపరి పేజీకి వెళతారు.

మీ యూజర్ నేమ్, పాస్వర్డ్ ను ఎంటర్ చేసి, సైన్ అప్ పై క్లిక్ చేయాలి.

మీ ఆధార్ నంబర్ ను ఎంటర్ చేయడం ద్వారా ఓపీటీని పొందవచ్చు.

డిజిలాకర్ కు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సపోర్టు ఎట్ డిజిటల్ లాకర్.జీవోవీ.ఇన్ కు ఇ-మెయిల్ చేయవచ్చు.

# ఆ ప్లాన్ కంటే 1 రూపాయి ఖర్చు చేస్తే అమెజాన్ ప్రైమ్ ఉచితం 84 రోజుల పాటు 5జీ డేటా ప్లాన్




రిలయన్స్ జియో ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే, సబ్‌స్క్రైబర్లు 84 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2%డేటాను పొందుతారు. దీనితో పాటు వారు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. అలాగే రోజుకు 100 పంపే అవకాశం.. టెలికాం కంపెనీలు వివిధ ధరల రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. కొన్నిసార్లు వినియోగదారులు సరైన ప్లాన్‌ను ఎంచుకోవడం అంత సులభం కాదు. మీరు ప్రాథమిక ప్రయోజనాలతో పాటు అదనపు సబ్‌స్క్రిప్షన్ ప్రయోజనాలను కోరుకుంటే మీరు రిలయన్స్ జియో ఎంపిక చేసిన ప్లాన్‌లతో రీఛార్జ్ చేసుకోవచ్చు. రూ. 1,028 ప్లాన్‌తో రీఛార్జ్ చేయడంపై కంపెనీ రూ.50 క్యాష్‌బ్యాక్ ఇస్తోంది. కానీ మీరు దీని కంటే 1 రూపాయి ఎక్కువ ఖర్చు చేస్తే మీరు సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చు.

**జియో రూ.1028 ప్లాన్:**

రిలయన్స్ జియో ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే, సబ్‌స్క్రైబర్లు 84 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2% డేటాను పొందుతారు. దీనితో పాటు వారు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. అలాగే రోజుకు 100 పంపే అవకాశం కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌తో రూ.50 క్యాష్‌బ్యాక్ ప్రయోజనం పొందవచ్చు. అదనపు ప్రయోజనాలలో భాగంగా స్విగ్గీ వన్ లైట్ సబ్‌స్క్రిప్షన్ మూడు నెలల పాటు అందిస్తుంది. ఇది రూ.600 విలువైన ప్రయోజనాలను అందిస్తుంది. దీనితో పాటు జియో హాట్‌స్టార్ మొబైల్/టీవీ సబ్‌స్క్రిప్షన్ కూడా 90 రోజుల పాటు అందిస్తుంది.

**జియో రూ.1029 ప్లాన్:**

మీరు మరో రూ.1 ఖర్చు చేసి రూ.1,029 విలువైన ప్లాన్ ఎంచుకుంటే మీకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. దీనితో పాటు, వినియోగదారులకు అమెజాన్ ప్రైమ్ లైట్ సబ్‌స్క్రిప్షన్ 84 రోజులు అందిస్తుంది. ఇది జియో హాట్‌స్టార్ మొబైల్/టీవీ సబ్‌స్క్రిప్షన్‌ను 90 రోజుల పాటు అందిస్తోంది. దీనితో పాటు రోజువారీ డేటాతో పాటు ప్రతిరోజూ 100 పంపే అవకాశం కూడా ఉంది. వినియోగదారులు అపరిమిత కాల్స్ కూడా చేయవచ్చు. రెండు ప్లాన్‌లు అర్హత కలిగిన సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటాను అందిస్తున్నాయి. దీని కోసం వారు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండాలి. అలాగే కంపెనీ 5%+% సేవలు వారి ప్రాంతంలో అందుబాటులో ఉండాలి.

## అదిరిపోయే లుక్‌తో కొత్త ఈవీ స్కూటర్.. మార్కెట్‌లో అమ్మకాల పూనకాలే




ప్రస్తుతం రోడ్లపై ఎక్కడ చూసినా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు సర్రున దూసుకుపోతున్నాయి. పట్టణ వాసులతో పాటు గ్రామీణులు కూడా వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ విభాగంతో పలు మోడళ్లను రూపొందించి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. అలాంటి కంపెనీలలో టీవీఎస్ ఒకటి. దీని నుంచి విడుదలయ్యే వాహనాల కోసం ప్రజలు ఎదురు చూస్తుంటారనడం అతిశయోక్తి కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాలనూ టీవీఎస్ విడుదల చేస్తోంది. వాటిలో ఐక్యూబ్ ఒకటి. దీనికి కొనుగోలు దారుల ప్రశంసలు లభించాయి. ఈ నేపథ్యంలో ఈ కంపెనీ నుంచి ఐక్యూబ్ ఎస్టీ అనే ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదలైంది. దీని ప్రత్యేకతలు, ఇతర వివరాలు తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ డిజైన్ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ముందు భాగంలో ఐక్యూబ్ బ్యాడ్జ్ కింద ఎస్‌టీ అనే డెకెల్స్ ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ముందు భాగంలో డీఆర్ఎల్ ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, టర్న్ ఇండికేటర్లు బాగున్నాయి. వెనుక భాగంలో టెయిల్ ల్యాంపుతో పాటు ఇండికేటర్, క్యూ పార్క్ అసిస్ట్ బ్యాడ్జీ ఆకట్టుకుంటున్నాయి. స్కూటర్ ఆన్ చేసినప్పుడు, చార్జ్ కోసం ప్లగ్ చేసినప్పుడు పవర్ యూనిట్ లోని టీవీఎస్ ఎలక్ట్రిక్ బ్యాడ్జీ నీలం రంగులోకి మారిపోతుంది. కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ఏడు అంగుళాల డిస్ ప్లే ఏర్పాటు చేశారు. జియోఫె?న్సింగ్, రైడ్ డేటా విశ్లేషణ, టర్న్‌బైటర్న్ నావిగేషన్ తదితర స్మార్ట్ ఫీచర్లు అందించడానికి ఫోన్‌తో కనెక్ట్ చేసుకోవచ్చు. ఎడమవైపు హ్యాండిల్‌పై ఉన్న జాయ్ స్టిక్‌తో చాలా సులువుగా నియం?త్రణ చేసుకోవచ్చు. దీనితో పాటు ఎడమవైపున హాజార్డ్ లైట్, పార్కింగ్ మోడ్, మోడ్ స్విచ్ కూడా ఏర్పాటు చేశారు. కొత్త టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ స్కూటర్ 3.4 కేడబ్ల్యూహెచ్, 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. సింగిల్ చార్జ్‌తో సుమారు 110 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. కేవలం నాలుగు గంటల సమయంలో బ్యాటరీని సున్నా నుంచి 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. నగరంలో ప్రయాణానికి అనువుగా ఈ స్కూటర్‌ను తయారు చేశారు. టీవీఎస్ విడుదల చేసిన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పటికే మార్కెట్‌లో విక్రయాల పరంగా దూసుకువెళుతోంది. దీన్ని పూర్తిగా చార్జింగ్ చేస్తే సుమారు 75 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. దాని కొనసాగింపులో భాగంగా ఐక్యూబ్ ఎస్‌టీని తీసుకువచ్చారు. కొత్త స్కూటర్‌లో 32 లీటర్ల బూట్ స్పేస్ అదనపు ప్రత్యేకత. ముఖ్యంగా మెరుగైన డిజైన్, అధునాతన ఫీచర్లు, మంచి పనితీరుతో టీవీఎస్ కొత్త స్కూటర్ ఆకట్టుకుంటోంది.

## రేమండ్ నుంచి మరో కొత్త కంపెనీ.. వాటాదారులకు ఎంత లాభమంటే



ప్రముఖ టెక్స్‌టైల్స్ వ్యాపార దిగ్గజం రేమండ్ కంపెనీ గురించి మన దేశంలో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ సంస్థ తయారు చేసిన వస్త్రాలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. హుందాతనానికి, స్టైల్‌కు ప్రతీకగా రేమండ్ వస్త్రాలు నిలుస్తాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రియల్టీ బిజిసెస్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక విభాగంగా తయారు చేసింది. అంటే రేమండ్ లిమిటెడ్ (ఆర్ఎల్) నుంచి రేమండ్ రియల్టీ లిమిటెడ్ (ఆర్ఆర్ఎల్) విడిపోతోంది. ఈ నేపథ్యంలో ఆర్ఎల్ షేర్ హోల్డర్లకు కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. రేమండ్ లిమిటెడ్ కంపెనీ తనలోని రియల్టీ బిజినెస్ విభాగాన్ని రేమండ్ రియల్టీ లిమిటెడ్ అనే పేరుతో ప్రత్యేక కంపెనీగా విడదీసింది. దీనికి కంపెనీ బోర్డు కూడా ఆమోద ముద్ర వేసింది. 2025 మే ఒకటి నుంచి ఈ డీమెర్జర్ అమల్లోకి వచ్చింది. దీంతో రేమండ్ రియల్టీ లిమిటెడ్ షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంచ్ (ఎన్ఎస్ఈ)లలో జాబితా చేయబడతాయి. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్‌టీ) కూడా ఈ డీమెర్జర్‌ను ఆమోదించింది. రేమండ్ లిమిటెడ్ తీసుకున్న నిర్ణయంతో వాటాదారులకు మరింత లాభం కలుగుతుందని కంపెనీ చెబుతోంది. దేశ ప్రాపర్టీ మార్కెట్‌లో పురోగతి సాధించే అవకాశం ఉంటుంది. దీనిలో భాగంగా వాటాదారులకు 1:1 ప్రాతిపదికన షేర్లు జారీ చేస్తారు. అంటే రేమండ్ లిమిటెడ్‌లో వాటాదారులకు ఒక్క షేర్‌కు రేమండ్ రియల్టీ షేరును కేటాయిస్తారు. రేమండ్ లిమిటెట్ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక అనేక బలమైన కారణాలున్నాయి. వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించే విధానంలో భాగంగా ఈ డీమెర్జర్ జరిగినట్టు తెలుస్తోంది. ఎందుకంటే రేమండ్ లిమిటెడ్ మొత్తం ఆదాయంలో రియల్టీ వ్యాపారం దాదాపు 24 శాతం వాటా ఉంది. 2023-24లో విడిగా 43 శాతం వృద్ధితో సుమారు రూ.1,593 కోట్ల టర్నోవర్ సంపాదించింది. డీమెర్జర్‌కు సంబంధించి రేమండ్ లిమిటెడ్ వాటాదారులకు రేమండ్ రియల్టీ 6,65,73,731 ఈ?క్విటీ షేర్లను జారీ చేయనుంది. రియల్ వ్యాపారంలో మరింత ప్రగతి సాధించడం, కొత్త పెట్టుబడిదారులను ఆకట్టుకోవడం, వ్యూహాత్మక భాగస్వాములను చేర్చుకోవడానికి రేమండ్ రియల్టీ లిమిడెట్ అ?త్యంత ప్రాధాన్యం ఇవ్వనుంది. రేమండ్ రియల్టీ విభాగానికి థానేలో సుమారు వంద ఎకరాల భూమి ఉంది. మరో 40 ఎకరాలను అభివృద్ధి చేస్తున్నారు. అక్కడ సుమారు రూ.9 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వాటి నుంచి రూ 16 వేల కోట్లకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. గతంలో కూడా రేమండ్ తన హోటల్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక సంస్థగా తయారు చేసింది. తాజాగా రియల్టీ విభాగాన్ని కూడా వేరు చేసింది.

## 4 గంటల ప్రయాణం కేవలం 25 నిమిషాల్లోనే.. త్వరలో హైపర్‌లూప్ రైలు



కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి.. భారతదేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై పూణే మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 3-4 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవుతుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్ట్ హైపర్‌లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హై-స్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పోల్యూషన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెల్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం బెంగళూరు-చెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు. చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ హైపర్‌లూప్ ఆధారిత మాగ్లెవ్ రైలును అభివృద్ధి చేస్తోంది. 2025 నాటికి గంటకు 1000 కి.మీ. వేగంతో చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు అధికారులు.

# మరిన్ని వడ్డీరేట్ల కోతలు.. ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం

**ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ**

**వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం**

న్యూఢిల్లీ, మే 13: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది.

**ఆర్బీఐ అనుకున్నట్టుగానే..**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి. ఎన్ఎస్‌వో డాటా ప్రకారం.. ఏప్రిల్‌లో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, ఇతర ప్రొటీన్ సమృద్ధి ఆహారోత్పత్తుల ధరలు శాంతించాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 1.78 శాతంగానే ఉన్నది. 2021 అక్టోబర్ తర్వాత ఇదే తక్కువ. గతంతో పోల్చితే ఆలుగడ్డ, టమాట, చికెన్, జీరా వంటివాటి ధరలు తగ్గాయని ఎన్ఎస్‌వో చెప్పుకొచ్చింది. ఇక అంతకుముందు నెల మార్చిలో 2.69 శాతంగా, నిరుడు ఏప్రిల్‌లో 8.7 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం ఉండటం గమనార్హం. అలాగే రిటైల్ ధరల సూచీ కూడా ఈ మార్చిలో 3.34 శాతంగా, గత ఏడాది ఏప్రిల్‌లో 4.83 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో ఈ సందర్భంగా తెలియజేసింది.



# పరిశ్రమలకు భూములేవి?



**టీజీఐఐసీలో నిలిచిన భూముల కేటాయింపు**

**అధికార పార్టీ సిఫారసు ఉంటేనే దరఖాస్తుల పరిశీలన**

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): భారీగా పెట్టుబడులు తెస్తున్నట్టు, పారిశ్రామికరంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం పదేపదే చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. గత సంవత్సరకాలంగా పరిశ్రమల కోసం భూముల కేటాయింపును టీజీఐఐసీ నిలిపివేయడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు భూముల కోసం టీజీఐఐసీ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కేవలం ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫారసు ఉన్నవారికి మాత్రమే భూములు విక్రయిస్తుండగా, ఎవరి సిఫారసు లేకుండా ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించే నాథుడే లేకుండాపోయాడు. సొంత వ్యాపారాలపై దృష్టి పెడుతున్న యువత ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. పారిశ్రామికరంగంలో 95 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే (ఎంఎస్ఎంఈ) ఉన్నాయి. అత్యధికంగా ఉపాధిని కల్పిస్తున్నది కూడా ఈ పరిశ్రమలే. రూ.50 కోట్లలోపు పెట్టుబడి ఉన్న పరిశ్రమలన్నీ ఈ కోవలోకి వస్తాయి. వీటికి భూమి కూడా పెద్దగా అవసరం ఉండదు. సుమారు 500 గజాల నుంచి రెండు ఎకరాలలోపు భూమి ఉంటే చాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు కూడా లభిస్తుండటంతో చాలామంది తమ అభిరుచులకు అనుగుణంగా ఏదో ఒక చిన్నతరహా పరిశ్రమను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నారు. వీరికి భూమి కొనుగోలు చేయడం అనివార్యం. టీజీఐఐసీ అభివృద్ధి చేసిన లేఔట్లలో భూములు కొనుగోలుచేస్తే న్యాయపరంగా ఎటువంటి చిక్కులు ఉండకపోవడంతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు కూడా సులభంగా లభిస్తాయి. అందుకే ఎక్కువశాతం మంది ప్రైవేటుగా భూములు కొనుగోలు చేసే బదులు టీజీఐఐసీ పారిశ్రామికవాడలవైపే మొగ్గుచూపుతారు.

**సిఫారసు ఉన్నవారికే ప్రాధాన్యం**

టీజీఐఐసీ దాదాపు ఏడాదికాలం నుంచి భూముల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో పారదర్శకంగా భూముల కేటాయింపు జరిగేది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వారంవారం పరిశీలించి అర్హతలకు అనుగుణంగా భూములు కేటాయించేవారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి భూముల కేటాయింపుకోసం గతంలో ప్రతివారం బోర్డు సమావేశాన్ని నిర్వహించేవారు. అయితే ఏడాదికాలంగా ఈ సమావేశాలు జరగక.. దరఖాస్తులన్నీ పెండింగులో ఉన్నాయి. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి వచ్చిన సిఫారసుల ప్రకారమే భూముల కేటాయింపు జరుగుతున్నది తప్ప సొంతంగా ముందుకొచ్చేవారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

**మా ప్రయత్నం వృథా ప్రయాస**

టీజీఐఐసీ కార్యాలయానికి వెళ్తే ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో ఉండటంలేదని, కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని కొందరు పారిశ్రామికవేత్తలు తెలిపారు. ప్రైవేటుగా భూములు కొనుగోలుచేసి యూనిట్ పెట్టుకుందామంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు వస్తాయో.. రావో అనే సందేహం ఉందని, అందుకే టీజీఐఐసీ చుట్టూ తిరుగుతున్నామన్నారు. తమ ప్రయత్నాలు వృథా ప్రయాసగానే మారుతున్నాయని వాపోతున్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే ల్యాండ్ బ్యాంక్%**

ఒకవైపు పారిశ్రామికవాడల కోసం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ యత్నాలకు రైతులనుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ భూములతో కూడిన దాదాపు 1.50 లక్షల ఎకరాల ల్యాండ్‌బ్యాంక్‌ను సిద్ధం చేసింది. దాదాపు 156 వరకూ ఇండస్ట్రియల్ పార్క్‌లను నెలకొల్పి 28 వేల ఎకరాలకుపైగా భూములను పరిశ్రమలకు కేటాయించింది. చాలా పార్క్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమలకు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా దృష్టి పెట్టకుండా కేవలం పెట్టుబడులు తెస్తున్నట్టు ఊదరగొడుతున్నది. స్థానికంగా అనేకమంది ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నా%% వారికి భూములు కేటాయించకుండా బహుళజాతి కంపెనీలు వస్తున్నాయంటూ ప్రచారం చేస్తున్నది. మల్టీ నేషనల్ కంపెనీలు రావాల్సిన అవసరం ఎంత ఉన్నదో, ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు తోడ్పడాల్సిన అవసరం అంతకన్నా ఎక్కువ ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

# సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్

**సెన్సెక్స్ 1,282, నిఫ్టీ 346 పాయింట్ల పతనం**

ముంబై, మే 13: దేశీయ స్టాక్ మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, వాహన, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో మంగళవారం సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 1,386 పాయింట్లు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి మార్కెట్ ముగిసే సమయానికి 1,281.68 పాయింట్లు లేదా 1.55 శాతం నష్టపోయి 81,148.22 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో 25 సూచీలు నష్టపోగా, కేవలం ఐదు సూచీలు లాభాల్లో ముగిశాయి. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 346.35 పాయింట్లు లేదా 1.39 శాతం కోల్పోయి 24,578.35 వద్ద స్థిరపడింది. ఐటీ రంగ షేర్లు కుదేలయ్యాయి. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ షేరు 3.54 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఐటీతోపాటు ఎఫ్ఎంసీజీ, వాహన రంగ షేర్లలో అమ్మకాలు అత్యధికంగా జరగడం సూచీల పతనానికి కారణమని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

**కదంతొక్కిన రక్షణ రంగ షేర్లు**

ఒకవైపు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయినప్పటికీ మరోవైపు రక్షణ రంగ షేర్లు కదంతొక్కుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పది శాతానికి పైగా పెరిగాయి. దీంట్లో భారత్ డైనమిక్స్ షేరు అత్యధికంగా 11 శాతానికి పైగా లాభపడింది.



యాక్సిస్కేడ్స్ టెక్నాలజీ 5 శాతం, డాటా ప్యాటర్న్ 4 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 4 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 3.81 శాతం, మిశ్రాధాతు నిగమ్ 3.44 శాతం, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ 2.84 శాతం, డీసీఎక్స్ సిస్టమ్స్ 2.81 శాతం చొప్పున పెరిగాయి. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ 9.26 శాతం ఎగబాకింది.

## గూగుల్ లోగోలో మార్పును గమనించారా..? ఇంతకీ ఏం మారిందంటే..?



ప్రముఖ సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ లోగోలో స్వల్ప మార్పులు చేసింది. దాదాపు పదేళ్ల తర్వాత గూగుల్ తన ఐకానిక్ లోగోలోను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న లోగోలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం బాక్సులుగా కనిపించేవి. దీనికి బదులుగా ఇకపై ఎరుపు పసుపు రంగులోకి, పసుపు ఆకుపచ్చ రంగులోకి, ఆకుపచ్చ నీలం రంగులోనే కొత్త గ్రేడియంట్ డిజైన్‌ను తీసుకువచ్చింది. అయితే, గూగుల్ త్వరలో మరికొన్ని ఆర్టిఫిషియల్ ఫీచర్స్‌ను పరిచయం చేయబోతున్నది. ఈ క్రమంలోనే కంపెనీ కొత్తగా గ్రేడియంట్ డిజైన్‌లోకి లోగోని మార్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం గూగుల్ లోగో ప్రస్తుతం ఐఓఎస్, పిక్సెల్ డివైజ్‌లలో కనిపిస్తున్నది. దాంతో పాటు గూగుల్ 16.18 బీటా వెర్షన్ ఉన్న ఆండ్రాయిడ్ డివైజ్‌లలోనూ ఈ లోగో కనిపిస్తున్నది. ఇదిలా ఉండగా.. గూగుల్ ప్రధానమైన వర్డ్‌మార్క్‌లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. గూగుల్ ప్రస్తుతం తన ఉత్పత్తుల్లో ఏఐకి పెద్దపీట వేస్తున్నందున.. భవిష్యత్‌లో గ్రేడియంట్ డిజైన్‌ని ఇతర సేవలకు విస్తరించే అవకాశాలున్నాయని ఓ నివేదిక తెలిపింది. టెక్ దిగ్గజం 2015 తర్వాత తొలిసారిగా లోగోలో మార్పులు చేయడం విశేషం. గూగుల్ కొత్త లోగోపై సోషల్ మీడియా వేదికగా పలువురు స్పందించారు. కొందరు లోగో బాగుందని చెప్పగా.. తేడా ఏం కనిపించడం లేదని తెలిపారు. గూగుల్ లోగో మార్చారా? నాకు పాత లోగోనే ఇష్టమని.. కొత్తదానికంటే పాతదే బాగా కనిపిస్తుందని ఓ యూజర్ చెప్పాడు. ఏఐ, డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ పెరుగుతున్న నేపథ్యంలో లోగోను మరింత డైనమిక్‌గా, స్క్రీన్ ఫ్రెండ్లీగా భావిస్తుందని.. జెమినీ వంటి గూగుల్ ఉత్పత్తుల దృశ్య శైలికి సరిపోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

## ఆ నగరాలకు విమాన రాకపోకలు బంద్.. ఎందుకంటే?

న్యూఢిల్లీ: గత నెల 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ 7న పాక్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. పరస్పరం డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించుకున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర, పశ్చిమ భారతదేశ నగరాల్లోని 32 ఎయిర్‌పోర్టులకు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దుచేశాయి . అయితే ఇరుదేశాలు కాల్పుల విరమణ ప్రకటించడంతో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతున్నాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ కూడా ఆ 32 విమానాశ్రయాలను తిరిగి తెరవడంతో మళ్లీ విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. కాగా, సోమవారం రాత్రి అమృత్‌సర్‌తోపాటు పలు ప్రాంతాల్లో డ్రోన్లు కనిపించడంతో అప్రమత్తమైన ఎయిర్ ఇండియా, ఇండిగో విమానయాన సంస్థలు మరోసారి సర్వీసులను రద్దుచేశాయి. అమృత్‌సర్, జమ్ము, లేహ్, జోధ్‌పూర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌కు మంగళవారం తమ సర్వీసులను నడపడం లేదని ఇండిగో ప్రకటించింది. భద్రతా కారణాల రీత్యా సర్వీసులను రద్దు చేసినట్లు వెల్లడించింది. అదేవిధంగా శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు శనివారం (ఏప్రిల్ 17) రాత్రి 11.59 వరకు విమానాలను నడపడం లేదని తెలిపింది. 'ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యం. దీనివల్ల మీ ప్రయాణ ప్రణాళికలకు అ ం త ॅ రా య ॅ ు ం ఏర్పడినప్పటికీ రద్దు చేయక తప్పడంలేదు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని కంపెనీ ప్రకటించింది.



# Cinema

## పూరి- సేతుపతి ప్రాజెక్ట్‌లో డిజిటల్ కంటెంట్ క్రియేటర్




పూరి- సేతుపతి ప్రాజెక్ట్‌లో డిజిటల్ కంటెంట్ క్రియేటర్ 'మహారాజా' మూవీతో సంచలనం సృష్టించిన తమిళ హీరో మక్కల్ సెల్వన్ విజయ్‌సేతుపతితో టాలీవుడ్ వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఓ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు వరుసగా ఫ్లాప్ కావడంతో ఆలోచనలో పడిన క్రేజీ రైటర్ కమ్ డైరెక్టర్ పూరి సరికొత్త కథతో ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టాడు. ఇందులో హీరో ఎవరు అనే చర్చ జరుగుతుండగానే తమిళ విలక్షణ నటుడు విజయ్‌సేతుపతి హీరో అంటూ ప్రకటించి షాక్ ఇచ్చాడు. ఓ బిచ్చగాడి కథ నేపథ్యంలో ఈ సినిమాని పూరి జగన్నాథ్ అత్యంత భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా తెరపైకి తీసుకురాబోతున్నారు. పూరి చెప్పిన స్టోరీలైన్ నచ్చడంతో హీరో విజయ్ సేతుపతి ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు.

విలక్షణమైన కథతో రూపొందనున్న ఈ మూవీలో టబు కీలక పాత్రలో కనిపించబోతోంది. మరో ప్రధాన పాత్రలో కన్నడ నటుడు దునియా విజయ్ కనిపించనున్నారు. ఇప్పటికే వీరిద్దరికి సంబంధించి అధికారికంగా టీమ్ ప్రకటించడం తెలిసిందే. అయితే ఈ మూవీలో మరో సర్‌ప్రైజ్ ఉందని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ గా మంచి గుర్తింపు పొందిన యూట్యూబర్, డిజిటల్ కంటెంట్ క్రియేటర్ నిహారిక కూడా ఓ కీలక క్యారెక్టర్‌లో నటించనుందని తెలిసింది.

ఇప్పటికే తను పూరీ – విజయ్ సేతుపతిల ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని, త్వరలోనే ఈ విషయాన్ని పూరి టీమ్ అధికారికంగా ప్రకటించనుందని ఇన్ సైడ్ టాక్. క్రేజీ కాంబినేషన్‌లో సెట్స్ పైకి వెళ్లనున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కాబోతోంది.

## కేన్స్ 2025.. ఆలియా ఆలస్యానికి కారణం?



కేన్స్ 2025.. ఆలియా ఆలస్యానికి కారణం? కేన్స్ 2025 ఉత్సవాలు ఈనెల 13న ఘనంగా ప్రారంభం కాగా, రెండు వారాల పాటు సందడి సాగనుంది.. ఈ ఉత్సవాలకు ఐశ్వర్యారాయ్ తో పాటు ఆలియా భట్ అటెండ్ కావాల్సి ఉంది. కానీ ఆలియా తన మొదటి కేన్స్ పర్యటనను రద్దు చేసుకోవడం చర్చనీ యాంశ మైంది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల దృష్ట్యా అలియా భట్ 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి హాజరు కాలేదని కథనాలొస్తున్నాయి. మే 13న జరిగిన ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆలియా నిర్ణయించుకుంది. అయితే అంతకుముందు ఉన్న ఉద్రిక్తల దృష్ట్యా కేన్స్ వేడుకలకు హాజరు కాకూడదని ఆలియా నిర్ణయించుకుంది. కానీ గత శనివారం ఇరు దేశాల అధినేతలు కాల్పుల విరమణ ప్రకటించారు. అయితే ఈ నిర్ణయం అనంతరం ఆలియా తిరిగి కేన్స్ కు చేరుకునే అవకాశం ఉందని తెలిసింది. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటి అలియా ప్రఖ్యాత లోరియల్ రాయబారిగా కేన్స్ ఫెస్టివల్‌కు హాజరవుతోంది. ఈ ఉత్సవం మే 24 వరకు కొనసాగుతుంది. ఇదే చోట జాన్వీఫెస్టివల్‌కు కపూర్, ఊర్వశి రౌతేలా లాంటి భామలు కూడా సందడి చేస్తుండడం ఆసక్తికరం. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ పై యుద్ధంలో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆలియా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సైనికులకు నివాళులు అర్పించారు. ఆలియా నటిస్తున్న స్పై మూవీ ఆల్ఫా విడుదల కావాల్సి ఉంది. ఇందులో శార్వరి కూడా నటిస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ లవ్ %e% వార్‌లోను ఆలియా నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ప్రభాస్ సినిమా కోసం 20 కోట్ల డిమాండ్!



ప్రభాస్ సినిమా కోసం 20 కోట్ల డిమాండ్! బ్లాక్ బస్టర్ మూవీ యానిమల్ తర్వాత టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. స్పిరిట్ మూవీని రూపొంది ంచనున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో నటించనున్న ఆ సినిమాను బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ గ్రాండ్ గా నిర్మించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఓ సిన్సియర్ అండ్ స్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసర్ స్టోరీతో స్పిరిట్ మూవీని తీస్తున్నట్లు ఇప్పటికే సందీప్ వంగా తెలిపారు. సినిమాలో వైలెన్స్, యాక్షన్ ఫుల్ గా ఉంటుందని చెప్పారు. దీంతో ఇప్పటికే మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కచ్చితంగా పాన్ ఇండియా లెవెల్ లో భారీ హిట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే ఇంకా మూవీ సెట్స్ పైకి వెళ్లలేదు కానీ ఎప్పటికప్పుడు మూవీపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. హీరోయిన్ కోసం కొంతకాలంగా డిస్కషన్స్ జరుగుతున్నట్లు కనిపిస్తుంది. హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్ సహా అనేక మంది పేర్లు వినిపించాయి. కానీ మేకర్స్ మాత్రం ఇంకా ఎవరి పేరు అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే పేరు గట్టిగా వినిపిస్తోంది. పాన్ ఇండియా మూవీ కనుక.. నేషనల్ వైడ్ క్రేజ్ ఉన్న హీరోయిన్ ను తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఆమెను మేకర్స్ సంప్రదించారని తెలుస్తోంది. అప్పుడు ఆమె రూ.20 కోట్ల పారితోషికం అడిగినట్లు టాక్ వినిపిస్తోంది. అందుకు మేకర్స్ కూడా ఓకే చెప్పేశారని.. త్వరలోనే అధికారికంగా అనౌన్స్ చేయనున్నారని తెలుస్తోంది. వార్తలు నిజమో కాదో తెలియకపోయినా టాక్ అయితే వినిపిస్తోంది. మేకర్స్ రెస్పాండ్ అయితే గానీ అసలు విషయం తెలియదు. ఒకవేళ ఆ వార్త నిజమైతే.. ఇండియాలోనే హైయెస్ట్ పారితోషికం తీసుకున్న హీరోయిన్ గా దీపిక రికార్డు సృష్టించడం గ్యారెంటీ. అదే సమయంలో ఇప్పటికే ప్రభాస్, దీపిక.. కల్కి 2898 ఏడీ మూవీకి గాను షేర్ చేసుకున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ హిట్ గా నిలిచిన ఆ మూవీ సీక్వెల్ లో కూడా యాక్ట్ చేయనున్నారు. ఇప్పుడు స్పిరిట్ లో ఆమె కన్ఫర్మ్ గా నటిస్తే.. ఇద్దరికీ హ్యాట్రిక్ కాంబో అవుతుంది. మరి చూడాలి దీపికనే స్పిరిట్ లో హీరోయినో కాదో..

## తమ్ముడు - రిలీజ్ డేట్ మారింది!




వరు స ఫ్లాప్‌లతో సతమతమవుతున్న హీరో నితిన్. భీష్మ తరువాత ఆ స్థాయి సక్సెస్ని సొంతం చేసుకోలేకపోతున్నాడు. కొత్త కథలని నమ్మి చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అవుతుండటంతో జాగ్రత్త పడుతున్న నితిన్ ఈ సారి ఎలాగైనా హిట్‌ని దక్కించుకుని బలంగా కమ్ బ్యాక్ కావాలని పట్టుదలతో ఉన్నాడు. ఇందులో భాగంగా దిల్ రాజు నిర్మిస్తున్న – తమ్ముడు – పై భారీ ఆశలే పెట్టుకున్నాడు. – వకీల్ సాబ్ – తరువాత స్టార్ హీరోల వెంట పరుగెత్తి ఏ హీరో కుదరకపోవడంతో నితిన్‌ని పట్టుకున్నాడు వేణు శ్రీరామ్. తను రూపొందిస్తున్న లేటెస్ట్ మూవీ – తమ్ముడు –. పవన్ కల్యాణ్ హిట్ టైటిల్ కావడం, పవన్‌కు నితిన్ వీరాభిమాని కావడంతో ఈ మూవీపై పవన్ అభిమానులతో పాటు నితిన్ ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. నితిన్ కూడా ఈ సినిమాతో భారీ విజయాన్ని దక్కించుకోవాలని చూస్తున్నాడు. – కాంతార – ఫేమ్ సప్తమిగౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా ఈ మూవీతో హీరోయిన్ లయ రీ ఎంట్రీ ఇస్తోంది. తను ఈ మూవీలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నితిన్‌కు – శ్రీనివాస కల్యాణం%-%తో ఫ్లాప్‌ని అందించిన దిల్‌రాజు ఈ మూవీతో హిట్‌ని అందించాలనే పట్టుదలతో ఉన్నారట. అందుకే శ్రీరామ్ వేణుతో పక్కా కమర్షియల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా కథని రెడీ చేయించి ఈ మూవీ చేశారని ఇన్ సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఈ సినిమా రిలీజ్ కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తోంది. యూనిట్ కూడా సినిమా రిలీజ్ ఎప్పుడు అని రీల్స్ చేశారంటే ఈ మూవీ రిలీజ్ కోసం టీమ్ ఎంతగా ఎదురు చూస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఫైనల్లీ ఈ మూవీ రిలీజ్ డేట్ కన్ఫర్మ్ అయింది. ముందు డైరెక్టర్ శ్రీరామ్‌వేణు పుట్టిన రోజు సందర్భంగా ఓ వీడియోని విడుదల చేసి అందు లో రిలీజ్ డేట్‌ని ప్రకటించడం తెలిపసిందే. జూలై 4న వస్తున్నాం అంటూ ప్రకటించారు. అయితే తాజాగా ఆ డేట్ మారి నట్టుగా తెలుస్తోంది. తాజాగా ఈ మూవీని జూలై 24న రిలీజ్ చేయాలని దిల్ రాజు నిర్ణయించారట. ఈ డేట్‌ని టీమ్ అఫీషియల్‌గా త్వరలో ప్రకటించబోతోంది.

## పవన్ పూర్తిచేసే వరకూ చెప్పరా?




పవన్ కళ్యాణ్ – హరిహరవీరమల్లు – చిత్రీకరణ పూర్తిచేయడంతో ఈ సినిమా సరైన రిలీజ్ తేదీ కోసం మేకర్స్ సెర్చ్ చేస్తున్నారు. ఆ తేదీ లాక్ అవ్వగానే అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి పవన్ డబ్బింగ్ పనులు పూర్తి చేయాలి. అందుకు పెద్దగా సమయం కేటాయించాల్సిన పనిలేదు కాబట్టి యూనిట్ రిలాక్స్ గా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేసుకుంటుంది. దీంతో – ఓజీ – కి కూడా లైన్ క్లియర్ అయింది. ఈ సినిమా పెండింగ్ షూటింగ్ కూడా పవన్ పూర్తి చేసేస్తారని ఎదురు చూస్తోన్న తరుణంలో ఆయన షూట్ కు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. పవన్ పోర్షన్ కి సంబంధించి ఇంకా ఎన్ని రోజులు షూట్ ఉంటుంది? అన్నది మేకర్స్ రివీల్ చేయలేదు. కానీ పవన్ కారణంగా ఆలస్యమవుతుందన్నది వాస్తవం. ఈ నేపథ్యంలో రిలీజ్ తేదీపై %-%ఓజీ%-% టీమ్ సైలెంట్ గా ఉంది. పవన్ పోర్షన్ పూర్తయ్యేంతవరకూ రిలీజ్ తేదీని ప్రకటించ కూడదని మేకర్స్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. తెలియదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో రిలీజ్ అనుకుంటున్నా తేదిని మాత్రం రివీల్ చేయకుండా హోల్డ్ లో పెట్టారు. ఒకవేళ షూటింగ్ అనుకున్న సమయంలో పూర్తయితే పర్వాలేదు. సెప్టెంబర్ లో మంచి ముహూర్తం చూసి రిలీజ్ చేస్తారు. ఒకవేళ చిత్రీకరణ పూర్తి కాకపోతే మళ్లీ భంగ పాటు తప్పదు. ఇప్పటికే పలుమార్లు రిలీజ్ తేదీలు ప్రకటించి వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. మళ్లీ అలాంటి పరిస్థితి ఎదురవ్వకూడదని పీకే సెట్స్ కి వెళ్లినా? అంతా కామ్ గా ఉన్నారు. పవన్ రీజాయిన్ అయినా మేకర్స్ ఎలాంటి హడావుడి లేకుండా సైలెంట్ గా ఉన్నారు. పీకే జాయిన్ అయ్యారు కాబట్టి సెట్స్ నుంచి లీకులు ఎలాగూ వస్తాయి. అప్పటివరకూ వెయిట్ అండ్ సీ.

## రౌడీ కోసం నెవర్ ఎక్స్‌పెక్టెడ్ స్టార్ వచ్చేస్తున్నారా?



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ %-%లైగర్%-% తరువాత కొంత నిరుత్సాహానికి గురైన విషయం తెలిసిందే. ఈ మూవీ డిజాసర్ట్ కావడంతో మనస్తాపానికి గురైన విజయ్ దేవరకొండ ఈ సారి వేసే అడుగు సంచలనం సృష్టించాలనే పట్టుదలతో పక్కా ప్లానింగ్‌లో వరుసగా క్రేజీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. – కల్కి 2898 ఏడీ – లో అర్జునుడిగా కనిపించి సత్తా చాటుకున్న విజయ్ దేవరకొండ ఈ మూవీ తరువాత సోలో హీరోగా క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్నాడు. – జెర్సీ – ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో ప్రస్తుతం చేస్తున్న మూవీ – కింగ్ డమ్ –. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దాదాపుగా పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటూ శరవేగంగా రిలీజ్‌కు రెడీ అవుతోంది. అంతా అనుకున్నట్టుగా జరిగితే ఈ నెల 30న విడుదల కావాల్సింది. కానీ ఇండియా – పాక్ యుద్ధం కారణంగా సినిమా రిలీజ్‌ని జూలైకి వాయిదా వేశారు. రౌడీ హీరో బారీ అంచనాలు పెట్టుకున్న ఈ మూవీని భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా జూలై 4న రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. దీని తరువాత వెంటనే విజయ్ దేవరకొండ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రొడక్షన్‌లో ఓ భారీ సినిమా చేయబోతున్నాడు. దీనికి %-%రౌడీ జనార్ధన్%-% అనే టైటిల్‌ని ఇప్పటికే దిల్ రాజు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మూవీకి రవి కిరణ్ కోల దర్శకత్వం వహించనున్నాడు. భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో తెరపైకి రానున్న ఈ సినిమా రాయలసీమ నేపథ్యంలో రూపొందనుందట. అయితే ఈ మూవీలోని ఓ కీలకమైన ప్రతినాయకుడి క్యారెక్టర్ కోసం క్రేజీ నటుడి కోసం గత కొన్ని రోజులుగా అన్వేషిస్తున్న టీమ్ ఫైనల్‌గా ఆ నటుడిని పట్టేసే పనిలో ఉన్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఘు౦ – తనయుడి కోసం స్నేహితుడి హిట్ చిత్రం-2 ఆ క్రేజీ నటుడు మరెవరో కాదు పోలీస్ స్టోరీస్‌తో యాంగ్రీయంగ్ మెన్‌గా పేరు తెచ్చుకున్న డా. రాజశేఖర్. తనతో మెయిన్ విలన్ క్యారెక్టర్ చేయించాలని దిల్ రాజు ప్రయత్నాలు చేస్తున్నారట. ఇటీవలే రాజశేఖర్‌పై ఈ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫోటోషూట్ కూడా జరిగినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా రాజశేఖర్ క్యారెక్టర్, గెటప్ నెక్స్ట్‌లెవెల్‌లో దర్శకుడు రవికిరణ్ కోలా డిజైన్ చేసినట్టుగా తెలిసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే దిల్ రాజు టీమ్ ప్రకటించే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్.




Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332